

# పరిశుద్ధ గ్రంథమునందలి మహిళలు

*“యెహోవాను గూర్చిన జ్ఞానము సంపాదించుకొందము రండి; యెహోవాను గూర్చిన జ్ఞానము సంపాదించుకొనుటకు ఆయనను అనుసరించుదము రండి. ఉదయము తప్పక వచ్చురీతిని ఆయన ఉదయించును; వర్షమువలె ఆయన మనయొద్దకు వచ్చును; భూమిని తడుపునట్టి తొలకరి వర్షము కడవరి వర్షమువలె ఆయన మనయొద్దకు వచ్చును.” హోషేయ 6:3*

క్రీస్తు నందు ప్రియమైన సహోదరిమణులారా మీకు స్వాగతము! దేవుని వాక్యమును చదువుట అనే ఈ యాత్రలో మనము కలిసి ముందుకు సాగుచున్నందులకు నేను ఎంతగానో సంతోషించుచున్నాను. మనము దేవునితో సహవాసము చేయుటకు, ఆయనను సేవించుటకు మరియు ఆయనలో ఎదుగుటకు మనకు ఇది ఎంతో గొప్ప అవకాశము!

కీర్తనలు 19 వ అధ్యాయములో 1 మరియు 2 వచనములను మనము చదివితే, "ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి అంతరిక్షము ఆయన చేతిపనిని ప్రచురపరచుచున్నది. పగటికి పగలు బోధచేయుచున్నది. రాత్రికి రాత్రి జ్ఞానము తెలుపుచున్నది." ఇవి అన్నియును మనకు దేవునిని గురించి తెలియపరుచుచూనే ఉన్నాయి అనియు, మరియు 7,8 వచనములలో దేవుని వాక్యము పరిపూర్ణమైయున్నది అని చెప్పుచున్నది. దేవుని వాక్యము అనునది నిత్యము నిలుచునదిగాను మరియు విస్తారమైన మేలిమి బంగారు కంటెను కోరదగినదిగాను ఉన్నది. తేనె కంటెను జుంటి తేనె ధారలకంటెను మధురమైనదిగా వున్నది. దేవునికి విధేయించి మరియు దేవునితో నడిచే వారు దురభిమాన పాపములలో పడిపోకుండా దేవుని వాక్యము హెచ్చరించి వారికి విజయమునిచ్చును.

చాలా మంది ప్రజలు తమ్మును తాము ఉపేక్షించుకొని తమ సృష్టికర్తను వెంబడించుటలో మరియు ఆయనతో నడుచుటలో ఉన్న గొప్ప మర్మమును అనుభవముతో గ్రహించిరి. ఆ మర్మము పరిశుద్ధ గ్రంథములోని లేఖనముల వాక్యములలో మరుగు చేయబడినది కాదు ఎందుకనగా పరిశుద్ధ గ్రంథము (యొక్క అంతరంగము) లో దేవుడు ఉన్నాడు. మరియు ఆ గొప్ప మర్మము ఏమనగా దేవుడు క్రీస్తులో మనలను తనంతట తానుగా ఆహ్వానించుచున్నాడు! (కొలొస్సయులకు 1:27) ఇదంతయు మన కొరకు దేవుడు తన కుమారుడైన క్రీస్తు యొక్క మరణము, సమాధి చేయబడుట మరియు పునరుత్థానము ద్వారా సాధ్యము చేసాడు. ఆయన ప్రతిదినము మనలను ఆయన సన్నిధిలోనికి ఆహ్వానించుచున్నాడు. ప్రతి దినము చల్లనిపూట ఆదాము మరియు హవ్వలతో దేవుడు నడిచినట్లుగా దేవుడు మనలను ప్రతిరోజూ ఆ మర్మముతో కూడిన సహవాసమునకు ఆహ్వానించుచున్నాడు. మనకు ఎన్నో బలహీనతలు ఉన్నప్పటికీ, మనకు ఎన్నో శ్రమలు ఉన్నప్పటికి లేదా భాధ్యతలు ఉన్నప్పటికి ఆయన మనలను ఆహ్వానించుచూనే ఉన్నాడు. ఎవరయితే దీనిలో ప్రవేశిస్తారో, తమ్మును తాము విడిచిపెట్టుకొని (తమ కంటే ఆయనను గొప్ప చేయుట) ఆయనను కనుగొంటారో, వారు వారి ప్రతి దినపు దైనందిన జీవితములో ఎదురయ్యే ఇబ్బందులు, సమస్యలు, అవసరతలలో మరియు ప్రతి దినపు సహవాసములో మరియు జీవితములో నూతన బలమును పొందుకుంటారు. సజీవుడైన దేవుని మర్మముతో కూడిన ఈ సహవాసములోనికి అతి ఎక్కువ మంది క్రైస్తవులు ప్రవేశించినప్పుడు లేదా ఆయనతో సహవాసము చేసినప్పుడు, ఆ సహవాసము ద్వారా లోకము సహితము దేవుని యొక్క అతిశ్రేష్టమైన ప్రేమను మరియు దేవుడు వారి యెడల చూపిన ప్రేమను గురించి సాక్ష్యము ఇచ్చును.

దేవుడు మనతో ఎలా మాట్లాడుతారో పరిశుద్ధ గ్రంథము మనకు తెలియపరుచుచున్నది. యోహాను 6 వ అధ్యాయము లో యేసు ప్రభువుల వారు "జీవాహారము నేనే" అనియు ఆయన లేకుండా మనలో జీవము ఉండదు అనియు తెలియపరిచాడు. ప్రవక్త అయిన హోషేయా 6 వ అధ్యాయము 3 వ వచనములో, "యెహోవాను గూర్చిన జ్ఞానము సంపాదించుకొందము రండి; యెహోవాను గూర్చిన జ్ఞానము సంపాదించుకొనుటకు ఆయనను అనుసరించుదము రండి. ఉదయము తప్పక వచ్చురీతిని ఆయన ఉదయించును; వర్షమువలె ఆయన మనయొద్దకు వచ్చును; భూమిని తడుపునట్టి తొలకరి వర్షము కడవరి వర్షమువలె ఆయన మనయొద్దకు వచ్చును." అని చెప్పెను. పరిశుద్ధ గ్రంథమును చదువుచున్నప్పుడు మరియు దానిని ధ్యానించుచున్నప్పుడు దేవుని స్వరమును మనము వినుటకు మనకు దేవుని వాక్యము సహాయము చేయును. మనము మన పరలోక తండ్రిని ప్రార్ధన చేయుట ద్వారా మరియు వాక్యమును చదివి ధ్యానించుట ద్వారా ఆయనను కలుసుకొనుటకు మనము ఒక ప్రత్యేక స్థలమును మరియు సమయమును క్రమముగా నిర్ణయించుకొనవలయును. మనము మన యొక్క సందేహములను మరియు ప్రశ్నలను ప్రభువును అడుగుటకు ఎల్లప్పుడు

సంసిద్ధముగా అనుమానము లేకుండా ఉండాలి, మన ఆలోచనలను వ్రాసి పెట్టుకోవాలి మరియు ఇంకా మిగిలియున్న అంశములు, విషయములు మనము ఆయనను మన హృదయములో వినుటకు మరియు నమ్ముటకు దోహదపడును.

ఈ ధ్యాన పుస్తకములోని అధ్యాయములు ఆరు రోజులుగా విభజించి ప్రతిరోజు పరిశుద్ధ గ్రంథములోని వాక్య భాగములో కొన్ని ప్రశ్నలు మరియు దానికి సమాధానములుగా విభజించబడినది. ఈ ప్రశ్నలను మనము చదువుచూ, ధ్యానించుచున్నప్పుడు మన అనుదిన జీవితములో అన్వయించుకొని మన వ్యక్తిగత జీవితము ఎలా వుంది అని ప్రశ్నించుకొనే విధముగా మరియు ఆ వాక్యము మన వ్యక్తిగత జీవితమును పరిశోధించి విభజించును. మన వ్యక్తిగత జీవితములో దేవుని స్వరమును మనము వినుచున్నప్పుడు పరిశుద్ధ గ్రంథములోని వాక్యములు సజీవముగా మన వద్దకు వచ్చును. దేవుడు నీతో ఏమి చెప్పుచున్నాడు? ఈ సమయములో వాక్యము రక్షణ గాను మరియు వాక్యమును నీ అనుదిన జీవితములో అభ్యాసముగాను కలిగియుండాలి. నీవు దేవుని యొద్ద ఏమి నేర్చుకొని యున్నావో దానిని ఇతరులతో పంచుకొనుము. నీవు ఈ విధమైన అభ్యాసముతో కూడిన సహవాసము ద్వారా దేవుని వాక్యము సజీవమైనదనియు మరియు గొప్ప సృష్టికర్తయైన దేవుడు నీ జీవితకాలపు స్నేహితుడు అనియు నీవు అతి త్వరగా కనుగొనెదవు. ఆయన నీ కొరకు ఎదురు చూచుచున్నాడు!

ఈ యాత్రలో నా యొక్క బలమైన ప్రార్థన ఏమనగా నీవు అనుదినము దేవుని వాక్యము చదువుటలో సమయము గడపుట ద్వారా నీవు దేవుని తెలుసుకోవాలని నా బలమైన కోరిక. మరియు సూర్యుడు ఉదయించుట ఎంత నిజమో(నిశ్చయమో), అలాగే ఆయన నీకు ఆయనతో జీవించే జీవితమును మాత్రమే కాక ఆయన కొరకు జీవించే శక్తిని మరియు బలమును నీకు అనుగ్రహించును అనునదియు నిశ్చయమే ఆలాగు దేవుడు చేయును గాక! మన జీవితమును ఈ లోకములో ఇతరుల కొరకు అర్పించుటకు మరియు మన యొక్క క్రియలు మరియు మాటల ద్వారా క్రీస్తును (క్రీస్తు యొక్క మానవత్వము) చూపించుట కొరకు (ఈ ప్రణాళిక కొరకే) దేవుని వాక్యము మనకు వెల్లడి అగుచున్నది. మన అనుదిన జీవితములలో మనము మరియు మన చిన్న చిన్న గుంపులు, సమూహములు ప్రోత్సహించబడుటకు మరియు ఆయన చిత్తమును గుర్తించుటకు మనకు ఈ సామాన్యమైన పుస్తకము ఉపయోగపడును. ప్రతియొక్క నాలుక, ప్రతియొక్క జాతి, ప్రతియొక్క ప్రజలు, ప్రతి యొక్క దేశము ప్రభువైన దేవుడిని వెదకునటువంటి మరియు ఐక్యతగా దేవుని వాక్యమును చదువునటువంటి సమాజమును మనము కట్టుదుము గాక.

**ఆశీర్వాదములు,**

**ప్యాట్టి స్మిత్**

# పరిశుద్ధ గ్రంధమును బోధించుటను గూర్చిన మూలసూత్రములు

## ఉద్దేశ్యము

హాజరయిన ప్రతి వ్యక్తి దేవుని వాక్యము నందు క్రమమైన, ఖచ్చితమైన సమయమును వెచ్చించి, ప్రతి వారము దేవునిని తెలుసుకొని మరియు వారి సృష్టికర్త అయిన దేవునితో కలసి నడచుటను గూర్చి చూచుటయే మనయొక్క ప్రార్థనా పూర్వకమయిన కోరిక అయి ఉండాలి.

## విలువలు

- మన జీవితములో ఎదురయ్యే ప్రతి ప్రశ్నకు దేవుని వాక్యము పునాదిగా ఉండాలని నిర్ణయించుటకు.
- ప్రతి పురుషుడు మరియు స్త్రీ దేవుని యొక్క ప్రేమను అర్థము చేసుకొని వారి మధ్యలో యేసు ప్రభువుని ప్రతిబింబిచే విధముగా వారిని ఉత్తేజపరచుటకు.
- ఏవిదముగా తండ్రి తనవైపు మన అందరిని ఆకర్షిస్తారో ఆ విదముగా దేవుని వాక్యమును అధ్యయనము చేయాలి అనే ఆశను కల్పించుటకు.
- వారపు పరిచర్య యొక్క ప్రతి తరగతి అంశమును గూర్చి దేవుని మీద పూర్తిగ ఆధారపడి ప్రార్దన చేయాలి అనే విషయాన్ని అభ్యసించుటకు.
- విభిన్నమయిన నమ్మకాలతో ఉన్న వ్యక్తులు, దేవుని వాక్యమును అధ్యయనము చేసి సత్యమును తెలుసుకొనుటకు ఒక ప్రదేశము దగ్గరకు ఆహ్వానించుటకు.
- ప్రేమించుట మరియు సేవాతత్వము లోని ఐక్య ఉద్దేశ్యమును ప్రతిబింబించుటకు.
- ప్రతి నాయకుడిని దేవుడు దేని కొరకయితే పిలిచాడో, దాని కొరకు శిక్షణ ఇచ్చి సిద్ధపరచుటకు.

## లక్ష్యములు

- ప్రతి సభ్యుడు అన్ని సమయములలో దేవునితో ఐక్యమై, సంబంధము కలిగి యుండునట్లు చూచుటకు (ప్రశ్నలకు సమాధానములు)
- రోజువారి జీవితమును పరిశుద్ధగ్రంధముపుతో , సంబంధము కొనసాగించుటకు లేదా పోల్చి సరిచేసుకొనుటకు గల సామర్ద్యమును పెంపొందించుటకు.
- క్రమముగా ఇతరుల కొరకు ప్రార్దన చేయుటకు.
- సమాధానముల కొరకు దేవుని వాక్యము వైపు తిరుగటయందు అభివృద్ధిపొందుటకు.
- ప్రతి సభ్యుడు చర్చించే సమయములలో దానిలో నిమగ్నమయ్యే విదముగా ప్రోత్సహించుటకు.
- దేవుడు చేసిన మరియు చేస్తున్న వాటిని, తెరచిన మనస్సుతో మరియు మనఃపూర్వకముగా ఇతరులతో పంచుకొనేవిధముగా చేయుటకు.
- దేవుని ప్రేమను విస్తరింప చేయుటకు గల అవకాశములను వెదకునట్లు చేయుటకు.

# పరిశుద్ధ గ్రంధమునందలి మహిళల యొక్క పరిచయము

పరిశుద్ధ గ్రంధము ప్రత్యేకముగా స్త్రీ పక్షమున నిలబడుచు, స్త్రీ యొక్క ఔన్నత్యమును పొగుడుచుండును. లేఖనములలో స్త్రీ మరియు పురుషులు మధ్యలో ఉద్దేశపూర్వకముగా మరియు కించపరచడానికి వీలులేనివిగా ఉండవలసిన వివరణాత్మకమైన వర్ణనలు ఉన్నాయి. ఆదిలో, స్త్రీ కూడా దేవుని చేతనే అనుగ్రహించబడినది. అంతేకాకుండా దేవుని ద్వారా గౌరవించబడినది. దేవుని యొక్క సృష్టి స్త్రీని గురించి మనకు భోదించుచున్న విషయము ఏమనగా, స్త్రీ కూడా పురుషునివలెనె, దేవుని యొక్క స్వరూపము అయి యున్నది. (ఆదికాండము 1:27; 5:1-2) గలతీ 3:28 వాక్యమును ధ్యానించినచో, స్త్రీ కూడా తన జీవితములో పురుషునివలె సమానమైన వారసత్వమును మరియు గౌరవమును పొందుకునుటకు కృపావరమును కలిగియున్నదన్న ఆలోచన కలుగుచున్నది. వారు ఎల్లప్పుడు దేవుని కృపకు పాత్రులు. అయితే స్త్రీ, విమోచన రక్షణ ప్రణాళికలోను మరియు పాత నిబంధన మరియు క్రొత్త నిబంధన యొక్క దేవుని కృపా చరిత్రలోను కీలక పాత్ర పోషించినట్లుగా చూడవచ్చును. అంతేకాకుండా కుటుంబ జీవితములో, సమాజములో మరియు సువార్త పనిలో స్త్రీ యొక్క ప్రాధాన్యత మరియు స్త్రీ జీవిత ప్రభావము ఏంతో యున్నదని దేవుడు లేఖనములను వ్రాసిన వారిని ప్రేరేపించి స్త్రీకి గొప్ప స్థానమును ఉండేటట్లు వ్రాయించెను.

ఉదాహరణగా, లేఖనములు ఇద్దరు గొప్ప భార్యల యొక్క గౌరవమును ఎక్కువ చేయుట చూస్తాము. మనకు వారిద్దరి పేర్లు, వారి చరిత్రలు మరియు వారికి ఎదురైనా ఇబ్బందులు, సమస్యలు తెలియును. ఆ ఇద్దరు స్త్రీల యొక్క పేర్లు (శారా మరియు రాహేలు) హెబ్రీయులకు వ్రాసిన పత్రికలో 11 వ అధ్యాయములో "విశ్వాస వీరులు" పట్టికలో వ్రాయబడినవి. అట్టి స్త్రీల జీవితము యొక్క ప్రభావము ద్వారా దేవుని యొక్క ప్రత్యక్షతను (ప్రణాళికను) మనము పరిపూర్ణముగా అర్ధము చేసుకోవాలని దేవుడు వారిని (వారి చరిత్రను) మనకు అనుగ్రహించినాడు. మనము ఇంకా ప్రవక్తియును మరియు కవయిత్రియును అయిన మిర్యాము (మీకా 6:4), ప్రవక్తియును మరియు ఇశ్రాయేలీయుల న్యాయాదిపతియును అయిన దెబోరా (న్యాయాధిపతులు 4:4), లేదా సంఘ స్థాపకురాలు అయిన లూదియ (అపో. కా. 16) అను వారల యొక్క చరిత్రను ధ్యానించినప్పుడు, ఇంకా ఎక్కువగా దేవుని చేతిలో మనము బలముగా వాడబడుట కొరకు సవాలు చేయబడి పురికొల్పబడతాము. మన దేవుని యొక్క చిత్తము లోక ఆచారములను, లోక మర్యాదలను మరియు సమాజము యొక్క ఆలోచనలను గౌరవించదు. మన జీవితము యొక్క పిలుపు మరియు దర్శనము నెరవేర్పు కొరకు మనము దేవుడిని మాత్రమే నమ్మాలి.

స్త్రీ మరియు పురుషుల యొక్క భాగస్వామ్యము (కలయిక) యొక్క ఉద్దేశ్యము, ఇశ్రాయేలీయుల మరియు క్రొత్త నిబంధన సంఘము యొక్క సాంఘీక మరియు ఆత్మీయ జీవితము ద్వారా దేవుని యొక్క ఉద్దేశ్యములు మరియు దేవుని యొక్క నియమములు స్పష్టముగా అగుపడుచున్నవి. తల్లితండ్రులు తమ పిల్లలకు అధికారముతో వారి వారి బాధ్యతలను భోధించెదరు. (సామెతలు 1:8, 6:20; 1 సమూయేలు 1:12) అదే విధముగా దేవుని ఆజ్ఞ ఏమనగా పిల్లలు తమ తల్లితండ్రులకు లోబడుచు సన్మానించవలయును (నిర్గమ 20:12; కొలొస్సి 3:20). మరియు స్త్రీ పురుషునితో కలిసి ఆనందించుచు, ప్రజలందరితో కలిసి దేవుడిని ఆరాధించాలి (ద్వితీ 16:4; నెహెమ్యా 8:2-3). ఎందుకనగా భూమి వారిది. (సంఖ్యా 27:8; సామెతలు 31:16) నిజానికి, వారిరువురు చట్టబద్ధమైన అర్హులు. కాని అన్యులు మరియు అన్య మతస్థులు మాత్రము స్త్రీ ని చాలా చులకనగాను, కేవలము పురుషుడు పాలించేవాడిగాను స్త్రీ మాత్రము హీనమైనన దానిగాను, సృష్టిలోనే పురుషుని కంటె తక్కువైనదిగాను చూస్తున్నారు. అన్య మతస్థులు స్త్రీని ముందుండి నడిపించడానికి మరియు ప్రోత్సహించే అర్హత లేని దానిగా చేసారు. క్రైస్తవ్యము అనునది రోమీయుల మరియు హెబ్రీయుల సాంప్రదాయ ఆచారములలో నుండి పుట్టినది, కాబట్టి ఈలోక అన్య మత ఆచారముల వలన స్త్రీకి దేవుడు ఇచ్చిన స్థానమును తృణీకరించిరి.

యేసుక్రీస్తుల వారు సహితము స్త్రీ యొక్క స్థానమును ఎంతగానో ఘనపరిచారు. యేసుక్రీస్తుల వారి భూసంబంధమైన పరిచర్యలో స్త్రీ ఎంతో విలువైనదిగాను, అనేకుల దృష్టిలో కనబడునదిగాను మరియు అతి ఎక్కువగా ఇచ్చునదిగాను (సహకారిగాను) ఉండెను. ఆశ్చర్యముగా, యేసు తన మొదటి అద్భుతము తన తల్లి మనవి చేసినప్పుడు చేసియుండెను. ఆమె మరియు అనేకమైన స్త్రీలు యేసుక్రీస్తుల వారికి అతిముఖ్యమైన మరియు నమ్మకమైన అనుచరులుగా యుండిరి. యేసుక్రీస్తుల వారి యొక్క శిష్యులు ఆయనను ఒంటరిగా విడిచి చెల్లాచెదురై వెళ్ళిపోయినను వారు (ఆ స్త్రీలు) మాత్రము ఆయన యొక్క ప్రతి (శారీరక) అవసరతలను చూచుకుంటూ, ఆయన సజీవముగా ఉన్నప్పుడు, మరియు చనిపోయిన తరువాత కూడా స్త్రీలు మాత్రమే సుగంధ ద్రవ్యములు తీసుకొని ఆయన దేహమును సిద్ధపరచుటకు వచ్చిరి (లూకా 8:1-3, 23:49; 23:55-24:1) అప్పుడు ఆయన వారిని "చూచెను" మరియు వారిని ప్రేమించెను. ఆయన వారి పిల్లలను ఆశీర్వదించెను, మృతమైన పాపములనుండి లేవనెత్తి వారి పాపములను క్షమించెను మరియు వారిని తన బిడ్డలుగా స్వీకరించి నీతిమంతులనుగా చేసెను (యోహాను 8:4-11). స్త్రీలు నీచమైన వారుగా పరిగణించబడుచున్న ఆ దినములలో, ఆశర్యకరమైన సంఘటన ఏమనగా ఆయన శిష్యులు సహితము సమరయ స్త్రీ ని చులకన చేసి మాట్లాడారు. కాని యేసుక్రీస్తుల వారు మాత్రము ఎల్లప్పుడు స్త్రీని గౌరవించుచుండెడివాడు (మత్తయి 9:20-22; లూకా 7:37-50; యోహాను 4:7-27) ఆ సమరయ స్త్రీ ఉదంతములో తనను తాను మెస్సీయగా మొదట కనపరుచుకొని శిష్యులతో కలిసి రెండు దినములు సమరీయులతో కలిసి నివసించెను (యోహాను 4:25-26). వాస్తవముగా యేసుక్రీస్తుల వారికి మరియు స్త్రీకి మధ్య ప్రశస్తమైన మరియు విప్లవాత్మకమైన అనుభవములు (మధుర క్షణములు) ఉన్నట్లు సువార్తలు బోధించుచున్నవి. మగ్దలేనే అనబడిన మరియ శ్రేష్టమైన తన కన్నీటితో ఆయన పాదములు కడిగి అత్తరుతో అభిషేకించెను. యేసు ఆమె యొక్క ప్రేమను బహిరంగముగానే ప్రశంసించెను. ఆయన మరణము నుండి లేపబడిన తరువాత యేసు మొదటగా ఆమెకు కనబడి ఎత్తబడిన రక్షకుడిగా కనబరుచుకొనెను. ఆయన యొక్క ప్రేమ ఆమె కొరకు, మన కొరకు మరియు మన వ్యక్తిగతము కొరకు (మనందరి కొరకు) ఉన్నది!

ఆయన ఆరోహణము అయిన తరువాత, ఆదిమ సంఘములో స్త్రీ, తమ యొక్క మంచి క్రియల ద్వారా, తమ యొక్క సహకారము ద్వారా మరియు తమ యొక్క సిద్ధాంతములు మరియు ఆత్మ వరముల ద్వారా ప్రముఖమైనదిగా ఉండి యుండెను (అపో.కా.12:12-15; 1 కొరింతి 11:11-15). అపోస్తలుడు అయిన పౌలు గారు సహితము స్త్రీల యొక్క విశ్వాసమును మరియు వరములను గుర్తించి ప్రశంసించెను (రోమా 16:1-6; 2తిమోతి 1:5) ఆ కాలము నుండి సువార్త వ్యాప్తి చెందుచున్న ప్రతి స్థలములలో, సామాజికముగా, చట్టపరముగా మరియు అత్మీయముగా స్త్రీ కొనియాడబడుతూనే (పరిపాలిస్తూనే) యున్నది.

లేఖనములు స్త్రీని గౌరవిస్తూనే ఉన్నాయి మరియు ఎల్లప్పుడు మనము స్పష్టమైన గౌరవమును కలిగి భిన్నముగా మరియు గుణవతి అయిన స్త్రీ వలే ఉండుటకు ప్రోత్సాహకరముగా ఉన్నాయి (సామెతలు 31:10-30). లేఖనములలో స్త్రీ తన యొక్క ప్రవర్తన మరియు గుణ లక్షణముల ద్వారా ఎల్లప్పుడు అనేకులకు లోకపరముగా, ఆర్ధిక పరముగా మరియు బాహ్యరూపముగా గాక, సామాజికముగా మరియు ఆత్మీయ విలువల విషయములలో మాదిరిగా యుండునట్లును మరియు అనేకులను ప్రభావితము చేయునట్లు అతి ప్రాముఖ్యమైన సుమాత్రికగా మార్చును. పరిశుద్ధ గ్రంధములో సామెతలు 12:4; 31:10 మరియు 1 కొరింతి 11:7 వాక్య భాగములలో స్త్రీ యొక్క విలువ మరియు గుణ లక్షణములను గూర్చి వ్రాయబడియున్నవి. దైవీకమైన మరియు మంచి క్రియలు స్త్రీకి నిజమైన అలంకారములు (1 తిమోతి 2:9-10). 1 పేతురు 3:3-4 వాక్యభాగము ప్రకారము "జడలు అల్లుకొనుటయు, బంగారునగలు పెట్టుకొనుటయు, వస్త్రములు ధరించు కొనుటయునను వెలుపటి అలంకారము మీకు అలంకార ముగా ఉండక, సాధువైనట్టియు, మృదువైనట్టియునైన గుణమను అక్షయాలంకారముగల మీ హృదయపు అంత రంగ స్వభావము మీకు అలంకారముగా ఉండవలెను; అది దేవుని దృష్టికి మిగుల విలువగలది".

అయినప్పటికిని మన యొక్క శారీరక విలువలు, బాహ్యామైన వాటి యొక్క ప్రాధాన్యతలు అంతరంగములో నిలిచి ఉంటాయి. స్త్రీ మరియు పురుషుల యొక్క భాద్యతలు విభిన్నముగాను ఉండునట్లు దేవుడు వారిని సృష్టించినట్లుగా పరిశుద్ధ గ్రంధము మనకు చెప్పుచున్నది. స్త్రీ యొక్క ఆత్మ మరియు శరీరము అసమానమైన విధముగాను, పిల్లలను భరించునదిగాను మరియు పోషించునదిగాను (పెంచునదిగాను) యుండునట్లు (బహుముఖ పాత్రలుగల దానిగా) మృధువుగా  సృష్టించబడినది. పోషకులుగా (పెంపకము) ఉన్న స్త్రీలకు, పోషించుటకు ప్రత్యేకముగా మద్దతు మరియు భద్రతా అవసరమై యున్నది. ఎందుకనగా శారీరకముగా  మనము “బలహీనమైన ఘటములము” (1 పేతురు 3:7) అని వాక్యము పలుకుచున్నది. కాబట్టి భద్రతగాను మరియు శిరస్సుగాను ఉండుటకు దేవుడు కుటుంబములో భర్తను అనుగ్రహించాడని లేఖనములు ప్రకటించుచున్నవి (ఎఫెసి 5:23).

పరిశుద్ధ గ్రంధములో  మనము చదువుచున్న మహిళలు దేవుడు మనకు ఇచ్చిన వరము అని చెప్పవచ్చును! ఈ పుస్తకములో ప్రస్తావించబడిన మహిళలు ఒక్కొక్కరు ఒక్కొక్క విధముగా వేర్వేరుగా ఉన్నారు. వారి వారి సామాజిక స్థితిని బట్టి కొందరు  రాణులుగాను మరియు రైతు కుమార్తెలుగాను, బానిసలుగాను మరియు యువరాణులుగాను, పవిత్రులుగాను మరియు పాపులుగాను ఉన్నారు. అయినప్పటికిని వారును మనము ఈరోజు అనుభవించుచున్నట్లుగా, మనవలెనే వారు కూడా  బాధలను మరియు ఆనందమును అనుభవించియున్నారు. మనము ఈ పరిశుద్ధ గ్రంధమునందలి మహిళలు పుస్తకములో వారి యొక్క చరిత్రలను చదివినట్లయితే వారి యొక్క ప్రేమ మరియు భక్తి, స్వాస్థ్యములు మరియు ఆశీర్వాదములు, ప్రార్ధనకు జవాబును పొందుకొనుట మరియు అద్భుతములు, అను వాటి వివరణలలో దేవుడు వారిని పరిశుద్ధ గ్రంధములో  ఎందుకు వారికి స్థానమును ఇచ్చాడో ఆయన యొక్క  ఉద్దేశ్యములను అర్ధము చేసుకోగలము. వారి యొక్క విశ్వాసము భార్యలుగా మరియు తల్లులుగా, మన పిల్లలకు మనము పంచుటకు లేదా మన తరువాత తరముల వారిని ప్రభావితము చేయుటకు వారి విశ్వాసము మనకు శాశ్వతమైన వారసత్వముగా ఇవ్వబడినది. వారందరి చరిత్రలను ఒక్క దగ్గరిగా పెట్టి మనము అలోచించినట్లయితే దేవుడు వారి వారి జీవితములను ఏరీతిగా మార్చి యున్నాడో మరియు ఆయన తన సేవకు ఎలా వారిని వాడుకొని యున్నాడో చూడవచ్చును అంతేకాకుండా నీ విషయములో కూడా దేవుని ఉద్దేశ్యము అదియే అయి యున్నది. వారి జీవిత కథలు మనకు నిరీక్షణను కలిగించి గడిచిన జీవితములోని బలహీనతలను మరియు నష్టములను గుర్తించి, సరిచేసుకొని, నూతన పరుచుకొని ముందుకు కొనసాగుటకు ప్రోత్సహించుచు, దేవుడు తన మంచి కొరకు మనలను ఏ విధముగా సృష్టించారో మరియు వాడుకుంటారో గుర్తించునట్లు చేయును. మనము నిరీక్షణను కలిగియుందాము ఎందుకనగా మనలను సృష్టించిన సృష్టికర్తను మనము (ముఖాముఖిగా) ఎదుర్కొనినప్పుడు దేవుడు జీవితములను మార్చే విధముగా, సామాన్యమైన స్త్రీని అసామాన్యమైన స్త్రీని గాను, ఉద్దేశ్యపూర్వకమైన (ఉపయోగకరమైన) కృపా సాధనముగాను, మహిమ సాధనముగాను చేయును.

# <u>పరిశుద్ధ గ్రంథమునందలి మహిళలు</u>

## మొదటి అధ్యాయము : హవ్వ

**జీవిత సూత్రము: మనము మహిళలముగా తప్పకుండా మన యొక్క ప్రభావమును తెలివిగా ఉపయోగించాలి.**

### <u>మొదటి రోజు</u>

**ఆదికాండము 2:4 - 25 వరకు అధ్యయనము చేయగలరు.**

1. దేవుడు సృష్టించిన సృష్టి అంతటికంటే భిన్నముగా దేవుడు మానవుడిని ఎలా సృష్టించాడు ? దేవుడు మానవున్ని ఎందుకు  సృష్టంచాడు అని నీవు అనుకొనుచున్నావు?

2. ఆదాముకు తోటలో ఏ పని అప్పగించ బడినది?

3. ఈ లోకములో నీకు దేవుడు ఏ పనినైనా  అప్పగించాడా?

4. స్త్రీని సృష్టించడానికి గల కారణములను రెండు వచనములలో కనుగొన్నావా? అవి ఏమిటి?

5. దేవుడు స్త్రీ ని ఎలా సృష్టించాడు మరియు పురుషుడిని తయారు చేసిన విధానమునకు ఎలాంటి వ్యత్యాసముగా సృష్టించాడు?

6. ఆదికాండము 1:31 ప్రకారము, దేవుడు తాను సృష్టంచిన సృష్టిని గురించి ఏమి చెప్పాడు?

### <u>రెండవ రోజు</u>

**ఆదికాండము 2:8-17 వరకు అధ్యయనము చేయగలరు.**

1. ఆదాము మరియు హవ్వలు తోటలో  జీవించిన ఆ శ్రేష్టమైన జీవిత విధానమును వివరించుము?

2. ఏదేనులో నాలుగు నదులు ఉండెను, పటము (Map) లో రెండింటిని నీవు కనుగొనగలవా?

3. దేవుడు ఆదాము మరియు హవ్వకు తోటలో ఇచ్చిన ఒక్క ఆజ్ఞ ఏమిటి?

### <u>మూడవ రోజు</u>

**ఆదికాండము 3:1 - 5 వరకు మరియు ప్రకటన గ్రంథము 12:9 వచనమును అధ్యయనము చేయగలరు.**

1. పాముకున్న మరియొక పేర్లు ఏమిటి?

2. క్రింది వాక్యములను బట్టి సాతానును గూర్చి నాలుగు వాస్తవములను వ్రాయుము:
    1) మత్తయి 13:19

2) యోహాను 8:44

3) యోహాను 12:31, 14:30

4) 1 పేతురు 5:8

3. హవ్వ ఎవరిని గూర్చి సందేహించాలని సాతాను అనుకున్నాడు?

4. నిషేధించబడిన ఫలములో ఆమెను శోధించిన శోధన ఏమిటి? ( 1 యోహాను 1:15:17)

5. సాతానుడు హవ్వను శోధించెను? ఈ దినములలో సాతానుడు మనలను ఎలా శోధించాలని ప్రయత్నిస్తున్నాడు?

6. ఈ శోధనలలో మెలకువగా ఉండడానికి మరియు పడిపోకుండా జయించడానికి నీవు పాటించే ఆచరణాత్మకమైన అడుగులు ఏమిటి? (ఎఫెసీ 6:10:13; కోలోస్సీ 3:12-17; 1కొరింథీ 15:33)

**నాలుగవ రోజు**

**ఆదికాండము 3:6-21 వరకు మరియు రోమా 3:23 అధ్యయనము చేయగలరు.**

1. హవ్వ ఆ ఫలమును ఎవరికి ఇచ్చెను?

2. సాతానుకు, హవ్వకు మరియు ఆదాముకు దేవుడు ఇచ్చిన శిక్ష ఏమిటి?

3. ఆదికాండము 3:21లో, హవ్వకు మరియు ఆదాముకు దేవుడు కప్పుకోవడానికి ఏమి, ఎలా సమకూర్చెను?

4. యోహాను 1:29 ప్రకారము, దేవుని గొర్రెపిల్ల అనగా లోకపాపమును మోసుకొనిపోవు దేవుని గొర్రెపిల్ల ఎవరు?

**అయిదవ రోజు**

**ఆదికాండము 3:22-4:1 వరకు అధ్యయనము చేయగలరు.**

1. హవ్వ మరియు ఆదాములు దేవునితోఉన్న సంబంధాన్ని ఏమి చెడగొట్టినది – ఫలము వలన లేక దేవుని మీద తిరుగుబాటు వలన దేవునితో సంబంధము చెడిపోయినది?

2. హవ్వ తోటనుండి బయటికి వచ్చాక కలిగిన కొన్ని ప్రాముఖ్యమైన మార్పులను చెప్పండి?

3. భూమి మీద మొట్ట మెదట జన్మించిన కుమారుడు ఎవరు?

4. భూమి మీద ఆ కుమారుడి వలన వచ్చిన ఫలితం ఏమిటి?

5. 4:26 వ వచనములో మరియొక కుమారుని గురించి పరిచయము చేయబడినది అయితే ఈ తరములో నీవు గమనించిన వ్యత్యాసము ఏమిటి?

6. ఆదికాండము 5:21-24, హనోకుకు సంతానము ఉండెను, హనోకు దేవునితో నడిచెను. దీని యొక్క అర్థము ఏమిటి అని నీవు అనుకొనుచున్నావు?

**ఆరవ రోజు**

మొదటి అధ్యాయము : **హవ్వ – జీవించుచున్న వారందరికి తల్లి**

**మూల వాక్యము:** ఆదికాండము 1 – 4

**జీవిత సూత్రము: మనము మహిళలముగా తప్పకుండా మన యొక్క ప్రభావమును తెలివిగా ఉపయోగించాలి.**

**సారాంశము:**

కాలము మొదలు కాకమునుపు మునుపు, ఆయన ఆకాశ విశాలతపై యుండి ఒక నూతన ప్రపంచాన్ని ఉనికిలోనికి తెచ్చాడు. ఆయన మాట్లాడాడు, కదిలాడు, సృష్టించాడు, పేరు పెట్టాడు, ఆశీర్వదించాడు. ఆరు రోజుల తరువాత, ఒక అద్భుతమైన దృశ్యాన్ని పూర్తి చేసాడు అది అంతయు మంచిదిగా ఉన్నది అని పలికాడు. దాదాపు అంతా పూర్తి అయ్యింది. ఆకాశము, భూమియు ఆయన చేసిన ఉత్తమమైన వాటికి సాక్షిగా నిలచాయి. అంతయు సిద్ధమై దేవుని స్వరూపములో చేయబడే వానికై ఎదురుచూస్తూ ఉన్నట్టుగా కనబడుతుంది ఆ దృశ్యము.

నేల మంటి నుండి దేవుడు నరుడిని నిర్మించి, వానిలో తన జీవవాయువును ఊదాడు. నరుడు జీవాన్ని పొందుకున్నాడు. దేవుడు నరుడిని ఆదాముగా పిలిచాడు. ఆది 2:18-20 ప్రకారము, దేవుడు తనకు కావలసిన సహవాసాన్ని ఆయన నరుడి ద్వారా పొందాలనుకున్నాడు. "నరుడు ఒంటరిగా నుండుట మంచిది కాదు; వానికి సాటియైన సహాయ మును వానికొరకు చేయుదుము అని తలంచాడు" ఆదామునకు గాఢనిద్ర కలుగజేసి అతడు నిద్రించినప్పుడు అతని ప్రక్కటెముకలలో ఒక దానిని తీసిఆ చోటును మాంసముతో పూడ్చి వేసాడు. ఆదాము నుండి తీసిన ఆ ప్రక్కటెముకను స్త్రీనిగా నిర్మించి ఆమెను ఆదాము నొద్దకు తీసికొనివచ్చాడు. ఆమె ఆదామునకు దేవుడు ఇచ్చిన ఒక మంచి బహుమానము మరియు సాటియైన సహాయము. ఆమెను గూర్చి బాహ్యమైన విషయాలు మనకు తెలుపబడలేదు గాని, ఆమె దోష రహితముగా నిర్మించబడిందని మాత్రము మనము గమనించగలము. విశేషముగా, దేవుడు ఆమెను చేసిన తరువాత దేవుడు తాను చేసినది యావత్తును చూచినప్పుడు అది "చాలా మంచిదిగ నుండెను" అని పలికాడు.

ఆమె సంపూర్ణమైన ప్రపంచములో పాపానికి గాని, శాపానికి గాని, మరియు రోగానికి గాని, ఓటమి గాని తావు లేకుండా, స్వేచ్ఛగా తిరిగిన ఏకైక స్త్రీ. ఆమె భూమి పై తిరిగిన మొట్ట మొదటి స్త్రీ. భూమి పై జరిగిన మొట్ట మొదటి వివాహము ఆమెదే, మొదటిగా పాపములో పడింది, పిల్లల్ని కన్నది, మరణాన్ని కొనితెచ్చుకున్నది కూడా ఈ స్త్రీయే.

ఆది 1:27 ప్రకారము "దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను; స్త్రీనిగాను పురుషునిగాను వారిని సృజించెను". నిర్మించబడిన స్త్రీ ఆదాము నుండి తీయబడింది (ఆది 2:21-13); ఆమె హవ్వగా పిలువబడింది. ఆదాము మరియు హవ్వకు ఒకే స్వభావము యున్నది వారికి ఒకే తండ్రి ఉన్నాడు. వారిరువురికి సమాన హోదా యున్నది. వారు ఒకరిపై ఒకరు ఆధార పడుతూ, వారి నిర్మాణానికి గల ఉద్దేశ్యమును నెరవేర్చాలని దేవుడు కోరుకున్నాడు. వారు దేవుని మహిమను ఆయన స్వరూపమును ప్రతిబింబించేవారిగా నిర్మించబడ్డారు.

వారి వివాహము దేవునికి మొదటి నుండే ఉన్న గొప్ప ప్రణాళిక. దీనిని యేసు స్వయాన తానే మత్తయి 19:4-6 లో స్పష్టము చేసాడు."సృజించిన వాడు ఆదినుండి వారిని పురుషునిగాను స్త్రీని గాను సృజించెననియు ఇందు నిమిత్తము పురుషుడు తలిదండ్రులను విడిచి తన భార్యను హత్తుకొనును, వారిద్దరును ఏకశరీరముగా ఉందురని చెప్పెననియు మీరు చదువలేదా? కాబట్టి వారికను ఇద్దరుకాక ఏక శరీరముగా ఉన్నారు గనుక దేవుడు జతపరచిన వారిని మనుష్యుడు వేరుపరచకూడదని చెప్పెను". ఏక శరీరము అని యేసు పలికిన మాటను ఆదాము హవ్వల జీవితములో మనము

చూడవచ్చు. కేవలము శరీరముగా కాదు గాని 1 కొరింథీ 11:7 లో వారు హృదయము మరియు ఆత్మలో కూడా ఐక్యమై యున్నారని తెలుపబడింది. "పురుషుడైతే దేవుని పోలికయు మహిమయునై యున్నాడు స్త్రీ పురుషుని మహిమయై యున్నది" నిజమే, లోకము దేవుని మహిమను పోగొట్టుకుంది. కాని మనము దేవుని విశ్వసించుచున్న వారిగా ఆయన మహిమను లోకానికి చూపించే వారిగా లోకానికి కనపడాలి.

వారు నిర్మించబడినారు, జతగా చేయబడ్డారు అని చెప్పిన కొన్ని వచనాల తరువాత పాపము ఎలా లోకములోనికి ప్రవేశించినదో తెలుపబడింది. మోసగాడైన సాతాను మారు వేషములో (పాము రూపములో) హవ్వ యొద్దకు వచ్చి ఆమెకు అసంపూర్ణమైన సత్యాన్ని చెప్పాడు. దేవుడు తినవద్దని చెప్పిన పండును తింటే వారి కనులు తెరువబడతాయని హవ్వకు చెప్పాడు. సాతాను హవ్వ మదిలో వాని ప్రశ్న ద్వారా సందేహములో పడేసాడు. “ఇది నిజమా?” “ఈ తోట చెట్లలో దేని ఫలముల నైనను మీరు తినకూడదని దేవుడు చెప్పెనా? “ అని అడిగాడు (ఆది 3:1). అంత వరకు మాత్రమే ఊరుకోక , వాడు హవ్వతో ఈ పండు తింటే నీవు చావనే చావవు అని మరియు మీరు మంచి చెడ్డలను ఎరిగిన వారై దేవతలవలె ఉందురనియు దేవునికి తెలియునని స్త్రీతో చెప్పాడు. దేవుడు అబద్ధము చెప్పాడని వారిని నమ్మించాడు. ఆ పండును తిను దినమున వారు దేవుని స్వరూపమును కోల్పోతారనే విషయాన్ని వారితో చెప్పక ఆ విషయాన్ని దాచిపెట్టాడు. హవ్వ సాతాను చెప్పిన మాటలకు మోసపోయి “ఆ వృక్షము ఆహారమునకు మంచిదియు, కన్నులకు అందమైనదియు, వివేకమిచ్చు రమ్యమైనదియునై యుండుట చూచి దాని ఫలములలో కొన్ని తీసికొని తిని తనతోపాటు తన భర్తకును ఇచ్చెను, అతడు కూడ ఆ ఫలమును తిన్నాడు”(ఆదికాండము 3:6). ఈ లోకమును ప్రేమించకూడదని దేవుడు తన మాటలలో చెప్పాడు. 1 యోహాను 2:15-17 " ఈ లోకమునైనను లోకములో ఉన్నవాటినైనను ప్రేమింపకుడి. ఎవడైనను లోకమును ప్రేమించిన యెడల తండ్రి ప్రేమ వానిలో నుండదు. లోకములో ఉన్నదంతయు, అనగా శరీరాశయు నేత్రాశయు జీవపు డంభమును తండ్రివలన పుట్టినవి కావు; అవి లోకసంబంధమైనవే. లోకమును దాని ఆశయు గతించిపోవుచున్నవి గాని, దేవుని చిత్తమును జరిగించువాడు నిరంతరమును నిలుచును." మానవుడు చేసుకునే (తన స్వంతములో నుండి) ప్రతీ ఎంపిక కొన్ని పరిణామాలను (పర్యవసానములను) తెచ్చిపెడతాయి. మానవుని పతనానికి కారణము కూడా తాను చేసుకొనిన ఎంపికయే. దేవునికి దూరమై వారు తోటలో నుండి పంపివేయబడిన తరువాత వారి జీవితము ఆయాసముతోనూ, నిరుత్సాహముతోనూ, పాపముతోనూ, శాపముతోనూ, వ్యాధులతోనూ మరియు మరణముతోనూ నిండిపోయింది, ఆదాము, మరియు అతని వారసులందరు మరణము అనుభవించినవారే. రోమా 5:12 " ఒక మనుష్యునిద్వారా పాపమును పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, ఆలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను." ఈ మరణము శారీరికమైనది మరియు ఆత్మ సంబందమైనది కూడ మరీ ముఖ్యముగా ఇది దేవుని నుండి మానవుని వేరు చేసేదిగా ఉన్నది. "పాపము వలన వచ్చు జీతము మరణము" అని రోమా 6:23లో చెప్పబడింది.

వారు చేసిన పాపము ద్వారా, మానవ జీవితములోనికి ముఖ్యముగా కుటుంబ జీవితములోనికి శాపమును తెచ్చుకున్నారు. “వేదనతో పిల్లలను కందువు” అని దేవుడు స్త్రీ తోనూ, “ప్రయాసముతోనే నీవు బ్రదుకు దినములన్నియు దాని పంట తిందువు” అని పురుషుడితోనూ చెప్పాడు. ఇంత కఠినమైన మాటలు పలికినా, దేవుడు ప్రేమా స్వరూపి అని మనము మరచిపోవద్దు. ఆయన మనలను తన మహిమ కోసమే చేసాడు. ఆయనకు మన పట్ల కలిగిన విమోచనా ప్రణాళికను బట్టి, తన వాగ్ధానాన్ని, సిలువ ద్వారా తన మార్గాన్ని కనపరచాడు. చీకటి వారి జీవితములలో ప్రవేశించినప్పుడు ఆది 3:20లో ఆదాము తన భార్యను హవ్వ అని పిలచాడు. హవ్వ అనగా “సమస్త జనములకు తల్లి” అని అర్ధము. తనకంటు ఒక నిరీక్షణ కలుగజేయుటకు ఆదాము ఆ స్త్రీకి ఆ పేరు పెట్టాడు. ఆమె సమస్త జీవానికి తల్లి. ఆమె సంతానములో నుండి యేసు ఈ లోకానికి వచ్చి సాతానును గెలిచాడు. ఆది 4:1లో హవ్వ దేవునిని తన సహాయకుడిగా స్వీకరించింది. ఆమె మొదటి సంతానానికి జన్మనిచ్చే సమయములో అమెకు సహాయకరముగా ఆమెకు ఎటువంటి స్నేహితురాళ్లు గాని ఆమెకంటు ఒక తల్లి గానీ లేరు. ఆమె అనేకమైన బయంకర అనుభవాల గుండా వెళ్లి ఉండవచ్చు. కాని ప్రతీ పరిస్థితులలో దేవుడు మనకు తోడైయున్నట్టుగా హవ్వకు కూడా తోడై యున్నాడు. ఆయన మనకు అధిపతిగా ఉండడము సంతోషించదగిన విషయమే.

ఆయనకు మన గత జీవితము తెలుసు, మనము ఇప్పుడు జీవించుచున్న జీవితమును గూర్చి తెలుసు. ఆయనకు మన భవిష్యత్తు తెలుసు. లేఖనాలు "అడుగుడి మీకియ్యబడును. వెదకుడి మీకు దొరకును, తట్టుడి మీకు తీయబడును" అని దేవుడు మనకు చేసిన వాగ్దానన్ని ఎత్తి చూపాయి (మత్తయి 7:7).

పాపము ద్వారా కలిగే పరిణామాలను గూర్చి హవ్వ జీవితములో నుండి కొన్ని విషయములు మనము నేర్చుకోవచ్చును. హవ్వ వలెనే ఒక స్త్రీగా మన ప్రభావము కూడ ఎంత వరకు ఉండవచ్చో గమనించుకుందాము. ఆదాము హవ్వ చెప్పిన మాట విని ఆమె నడచిన బాటలోనే నడిచి దేవుని దృష్టిలో అవిధేయునిగా మారాడు. "ఆదాము మోసపరచబడలేదు గాని, స్త్రీ మోస పరచబడి అపరాధములో పడెను" అని మొదటి తిమోతి 2:14లో చెప్పబడింది. మనము మోసపోవచ్చేమో కాని అందుకు మనము చూపే ప్రభావము తీవ్ర పరిణామాలకు దారి తీయవచ్చు. అవి మనలను మాత్రమే కాక మన చుట్టు ప్రక్కలోని జనులను కూడా బాధిస్తాయి. మనము మన జీవితములో మన వారిపై అనగా భర్త, పిల్లలు, స్నేహితులు, సంఘస్తులు, మన చుట్టుప్రక్కలో ఉండేవారిపై ఎంతో కొంత మన ముద్రను(మాదిరిని) విడచి పెట్టి మరీ వెళ్లవలసి వస్తుంది. ఆ ముద్ర(మాదిరిని) మంచిదిగా ఉంటుందా లేక చెడ్డదిగా ఉంటుందా అని గమనించాలి. మనకు తెలియకుండానే మనలను కొంతమంది గమనించుచున్నారని మనలను అనుసరించుచున్నారనే విషయాన్ని మరచిపోవద్దు. ఒక క్రైస్తవురాలిగా మనము ప్రతీ రోజు పరిశుద్ధాత్మతో నింపబడి అనేకుల జీవితమును ప్రభావితము చేసే విధముగా ఉండాలి. మన జీవితము మన ఆధీనములో ఉంటే గనుక మన జీవితము చెడ్డ ప్రభావమే చూపిస్తుంది. అదే మనము పరిశుద్ధాత్మతో నింపబడితే మరియు నడిపించబడితే ఒక మంచి ప్రభావమును జనులపై చూపవచ్చును. మనము ఇతరులకు వెలుగును చూపే వారముగా ఉన్నాము. మన జీవితము ఇతరులకు ప్రేమను పంచుటకు నిర్మింపబడింది. ఇతరుల పట్ల శ్రద్ధ చూపుట ద్వారా మరియు వారికి క్రీస్తు ప్రేమను చూపుట ద్వారా వారిని జీవము యొద్దకు నడిపించవచ్చును. ఇతరులకు ఆత్మీయ జీవితాన్ని మరియు శాశ్వతమైన జీవాన్ని సృష్టికర్త అయిన క్రీస్తునుగూర్చి భోదించుట ద్వారా అందించవచ్చు.

నీ జీవితములో దేవుడు ఎక్కడ ఉన్నాడు? ఆయన ఆశీర్వాదములకు వారసురాలివైన నీవు వాటిని ఎలా అనుభవిస్తున్నావు? ఆయన స్వరూపములో ఆశ్చర్యకరముగా నీవు నిర్మింపబడినందుకు సంతోషించుము. తనకు మొఱ్ఱపెట్టువారి కందరికి తనకు నిజముగా మొఱ్ఱపెట్టువారి కందరికి యెహోవా సమీపముగా ఉన్న విషయాన్ని బట్టి మరియు నీవు ఎన్నుకొనబడిన ప్రత్యేకమైన దానవుగా ఉన్నందులకు ప్రభు సన్నిధిలో సంతోషించుము. (కీర్తనలు 139:14, కీర్తనలు 145:18, లూకా 10:20). ఆయన మహిమను ప్రతిబింబించే దేవుని బిడ్డగా నిన్ను నీవు ప్రతీ రోజు ప్రార్ధనల ద్వారా వాక్య ధ్యానము ద్వారా ఉజ్జీవపరచుకొనుము. ఆయనతో ప్రతీరోజు మనసారా మాట్లాడుటకు, ఆయనతో నడచుటకు మాత్రమే నీవు నిర్మించబడ్డావనే విషయాన్ని మరచిపోకుము. హవ్వ ప్రతి రోజు చల్ల పూటలో దేవున్ని కలుసుకొనినట్టుగా మనము కూడా ప్రతీ రోజు ఆయనను కలసుకోవచ్చును. మనము రోజంతా గడిపిన విషయాలను గూర్చి మనము ఎదుర్కొంటున్న కష్టాలను గూర్చి మనము రోజు ఆయనతో మనసారా మాట్లాడాలని ఆయన నిత్యము ఆశించుచున్నాడు. మన చుట్టు ప్రక్కలో మనము చూస్తున్న ప్రతి అందానికై ఆయనకు కృతజ్ఞతలు చెల్లించుదాము. ఆయనకు ప్రతి విషయము తెలియపరచుదాము. ఆయన సృష్టించిన ఇతర వాటిలోకెల్ల మనమే ప్రత్యేకమైన వారము. ఆయనతో ప్రతి రోజు ముచ్చటించే భాగ్యమును ఆయన మనకు ఇచ్చాడు. ఆయన సన్నిధిని ప్రతి రోజు అనుభవించుదాము.

**నీవు దేవుని మహిమకు ప్రతిరూపానివి! అయన తన పోలికలో నిన్ను చేసాడు.**

**ఆయనతో నడచుటకే నీవు నిర్మింపబడ్డావు.**

# <u>పరిశుద్ధ గ్రంథమునందలి మహిళలు</u>

## రెండవ అధ్యాయము : శారా

**జీవిత సూత్రము: దేవునికి సమస్తము సాధ్యము,ఆయనకు అసాధ్యమైనది ఏదియు లేదు. (ఆదికాండము 18:14)**

### మొదటి రోజు

**ఆదికాండము 12:1-10 వరకు అధ్యయనము చేయగలరు.**

1. అబ్రామును దేవుడు ఎప్పుడు పిలిచాడు, ఆయనను ఏమి చేయమని దేవుడు ఆజ్ఞాపించాడు?

2. అబ్రాము యొక్క విధేయత వలన ఏ విధమైన వాగ్దానములను పొందుకున్నాడు?

3. అబ్రాము యొక్క యాత్రలో తనతో పాటు ఎవరిని మరియు వేటిని తీసుకొని వెళ్ళెను?

4. అబ్రాము విధేయించిన తరువాత, దేవుడు ఏ విధమైన వాగ్దానమును విస్తరింప జేశాడు?

5. హెబ్రీ 11:9 -10 వాక్య భాగము ప్రకారము అబ్రాము ఒక ప్రదేశమును వెంబడించాడా లేదా వ్యక్తిని వెంబడించాడా?

6. దేవుడు నీకు చేసిన వాగ్ధానములను నమ్మి (పట్టుకొని) విశ్వసించుచున్నావా? వాటి కొరకు ప్రార్థించుచున్నావా?

### రెండవ రోజు

**ఆదికాండము 12:10-20 వరకు అధ్యయనము చేయగలరు.**

1. అబ్రాము కానానును విడిచి ఐగుప్తుకు వెళ్ళుటకు గల కారణములు ఏమిటి?

2. అబ్రాము తనకు కలిగిన భయమును కప్పిపుచ్చుకోవడానికి చేసిన ప్రణాళిక ఏమిటి?

3. దేవుడు ఏ విధముగా కలుగజేసుకొని శారాయిను భద్రపరిచాడు?

4. కొన్ని సార్లు మన విశ్వాసములో మనము బలహీనులముగా ఉన్నప్పుడు కలిగే భయములను ఏ విధముగా జయించవలయును?

5. కీర్తనలు 56 : 3-4 చదువుము మరియు నీవేమి అర్థము చేసుకుంటున్నావు?

6. ఆదికాండము 13:14-18 వాక్యభాగములో అబ్రాముకు (మరియు శారాయి కు) ఏ విధమైన వాగ్ధానమును దేవుడు ఇచ్చాడు?

7. ఆదికాండము 15: 5 – 6 వాక్యభాగములో అబ్రాముకు (మరియు శారాయి కు) ఏ వాగ్ధానము సాదృశ్యము ద్వారా దేవుడు తనను తాను బయలుపరుచుకున్నాడు?

8. అబ్రాము దీనిని నమ్మాడా? దేవుడు నీకు ఇచ్చిన వాగ్ధానములను నీవు నమ్ముచున్నావా?

**మూడవ రోజు**

**ఆదికాండము 16 వ అధ్యాయమును అధ్యయనము చేయగలరు.**

1. శారాయి, అబ్రాహామునకు పిల్లల కొరకు ఏ విధమైన పరిష్కారమును సూచించినది? లోక పరముగా ఇది అంగీకారమై యుండవచ్చును, కాని దేవుడు ఈ విషయములో ఏమి అనుకొని ఉండవచ్చును (ఏ విధముగా బాధపడ్డాడు) అని నీవు అనుకొనుచున్నావు?

2. శారాయి తనకు పిల్లలు లేని తన అసమర్థతకు ఎవరిని అవమానపరుచాలని అనుకున్నది?

3. హాగరు గర్భవతి అయిన తరువాత, శారా ఎవరిని అవమానపరుచాలని అనుకున్నది?

4. హాగరు దేవునితో పోరాడిన ఆ సంఘటనను మరియు ఆయన దగ్గర ఆమె ఏమి నేర్చుకోనినది అను దానిని వివరించుడి ?

5. ఈ అధ్యాయము ద్వారా ఏ విధమైన హెచ్చరిక మరియు ప్రోత్సాహమును మనము నేర్చుకొనవచ్చును?

**నాలుగవ రోజు**

**ఆదికాండము 17 వ అధ్యాయమును అధ్యయనము చేయగలరు**

1. అబ్రాము నీవు గొప్ప జాతిగా (జనాంగముగా) అవుతావు అని దేవుడు మొదటి వాగ్ధానము చేసిన తరువాత నుండి ఆవాగ్ధానము నేరవేరుటకు ఎన్ని సంవత్సరములు పట్టినది? (ఆదికాండము 12:1-4 వాక్య భాగమును 17:1 వాక్య బాగముతో పోల్చుము)

2. అబ్రాము మరియు శారాయి సంతానము కొరకు వారి వారి స్వంత ప్రయత్నముల ద్వారా వెంటనే మరియు ఆలస్యముగా పొందుకున్న ఫలితములు ఏమిటి? (ఆదికాండము 16 వ అధ్యాయమును కూడా చూడండి)

3. అబ్రాహామునకు మరల దేవుడు ఎప్పుడు కనబడ్డాడు మరియు శారా విషయములో ఇచ్చిన ప్రత్యేకమైన వాగ్ధానము ఏమిటి? (ఆదికాండము 17 :17 -19 )

4. ఈ అధ్యాయమును తిరిగి చూడండి మరియు దేవుని యొక్క కొన్ని గుణగణములు లేదా లక్షణములను వ్రాయుము, వ్రాసి ఆయన ఏమై యున్నాడో దానిని బట్టి దేవునికి కృతజ్ఞతలు చెల్లించుడి!

**అయిదవ రోజు**

**ఆదికాండము 18 వ అధ్యాయము మరియు 21:1 - 6 అధ్యయనము చేయగలరు**

1. అబ్రాహామును కలుసుకోవడానికి వచ్చిన ముగ్గురిలో ఒకరిని గురించి వ్రాయుము ?

2. తన కొరకు వెల్లడిపరచిన విషయమును శారా వినుట అనునది అంత ప్రాముఖ్యమా ?

3. శారా యొక్క అనుమానములకు దేవుడు జవాబునిచ్చాడా?

4. ఆదికాండము 17:15 – 17 వాక్య భాగములో దేవుని యెద్ద నుండి సందేశమును వినగానే అబ్రాహాము ఏ విధముగా స్పందించాడు?

5. విశ్వాసము యొక్క జీవితము నుండి మనము ఏమి నేర్చుకొన వచ్చును?

6. అబ్రాహాము 100 సంవత్సరములు మరియు శారా 95 సంవత్సరముల వయస్సులో ఏ విధముగా కుమారుడిని పొందుకోగలిగారు?(లూకా 1:37 మరియు రోమా 4:18 -21 వాక్య భాగములను కూడా చూడుము)

**ఆరవ రోజు**

**అధ్యాయము రెండు: శారా - దేవుడిని మరియు ఆయన వాగ్దానములను నమ్ముట**

**మూల వాక్యము:** ఆదికాండము 11:30 నుండి 12 వ అధ్యాయము

**జీవిత సూత్రము:** దేవునికి సమస్తము సాధ్యము,ఆయనకు అసాధ్యమైనది ఏదియు లేదు. (ఆదికాండము 18:14)

## సారాంశము:

ఊరు అను పట్టణములో శారా యొక్క జీవితము బాగుంది. అభివృద్ధి చెందిన పట్టణములో ఆమె మరియు ఆమె భర్త అబ్రాము ధనవంతులుగా యుండిరి. ఈ పట్టణము ఆ దినములలో పెద్దదియు, పేరు గాంచినదై ఫలభరితమైన యూఫ్రటీసు నది ఒడ్డున ఉండెను. శారాయి గొడ్రాలై యుండెను, ఆమె యొక్క పనులను చేయుటకు ఆమె యొద్ద చాలా మంది పనికత్తెలు, బానిసలు ఉండిరి. ఆమె తనకు నచ్చిన విధముగా డబ్బును, సమయమును వెచ్చించే వెసులుబాటును కలిగిఉన్నది. కాని, తనకు తెలియకుండానే నాటకీయముగా శారాయి జీవితము మార్చబడెను. దేవుడు అబ్రాహాముతో ఊరు అను పట్టణమును విడిచి నేను చూపించు దేశమునకు వెళ్ళుము అని చెప్పెను. శారాయి తన భర్త మాట చొప్పున సమస్తమును, అనగా తాను నివసించుచున్న పట్టణము, బంధువులు, స్నేహితులు మరియు సంస్కృతిని విడిచి ఆమె తన భర్తను వెంబడించెను. విశ్వాసము ఎంత ఖరీదైనది! విశ్వాస జీవితము సులువైనది కాదు. అది చాలా ఖరీదైనది! ఈ క్రొత్త జీవితమును బహుశా శారా ఆమె కొరకు మరియు ఆమె భర్త కొరకు ఊహించుకొని ఉండక పోవచ్చు. అబ్రాహాము మరియు శారాయి వలస జీవితమునకు అలవాటు పడినవారు కాదు. స్థిర నివాసము లేకుండా, తరుచుగా ప్రయాణములు చేస్తూ ఇబ్బంది పడుతున్నప్పటికిని, తన ప్రయాణ గమ్యము ఎరుగకుండానే జీవితాంతము విశ్వాసము ద్వారా గొప్ప జనాంగమునకు తండ్రియైన అబ్రాహామును వెంబడిస్తూ "దేవుడు దేనికి శిల్పియు నిర్మాణకుడునై యున్నాడో " (హెబ్రీ 11:8-13). శారాయి తన మునుపటి ఆశలను,కోరికలను పాతిపెట్టినందున ఆవగింజంత విశ్వాసము ఎదిగి బహుగా ఫలియించెను. దేవుణ్ణి అనుభవించి తెలుసుకొనవలెనన్న లోతయిన కోరిక కలిగి యున్న ఆమె భర్త యొక్క అడుగు జాడలలో నడుచుట ఆరంభించెను. చాలా కాలము తరువాత "వెలి చూపు వలన కాక విశ్వాసము వలన నేను నడుచుకొనుచున్నాము" అని 2 కొరింతి 5:7 లో చెప్పబడిన విశ్వాస రహస్యమును నిజముగా నేర్చుకొనెను. ఇందునిమిత్తమే ఆమె హెబ్రీ 11 వ అధ్యాయములోని విశ్వాస వీరుల పట్టికలో కొనియాడబడెను. ఇతర భాగములలో ఆమె సాదువైనట్టియు, మృధువైనట్టియు జీవితముగల స్త్రీ గా చెప్పబడెను. 1 పేతురు 1:3 ప్రకారము ఆమె తన భర్తయైన అబ్రాహామునకు విధేయురాలై యుండెను. దేవునిని వెంబడించుచు మరియు తన భర్తను వెంబడించిన శారాయి యొద్ద నుండి మనము చాలా పాఠములు నేర్చుకొనవలయును. విశ్వాసమును అభివృద్ధి పరుచుకొనునట్లు, ఇహలోక సౌఖ్యములకు దూరముగా ఉండునట్లు, దేవునితో నడుచుటకు ప్రోత్సహించబడునట్లుగా శారాయివలె నీ జీవితములో కూడా ఎవరయినా నిన్ను ప్రోత్సహించు వారు ఉన్నారా?

శారాయి ఇప్పుడు శారాగా పిలువబడుచుండెను. నిజమునకు ఆమె అబ్రాహామునకు వరుసకు చెల్లెలు (ఆదికాండము 20:12) వారిరువురికి తండ్రి ఒక్కడే. వారు కరువును తప్పించుకొనుటకు ఐగుప్తునకు వెళ్ళినప్పుడు ఈ విషయము బహిర్గతమాయెను. శారాయి మిక్కిలి సౌందర్యవతి అని ఎరిగి రాజు బలవంతముగా ఆమెను తీసుకొని ఆమెను చంపునేమో అని భయపడి శారాను తన చెల్లిగా చూపించనుద్దేశించెను. నిజానికి ఆమె చాలా అందగత్తె అయి ఉండవచ్చును. అబ్రాహాములో భయము, పిరికితనము మరియు స్వార్ధము నిండుకొనినందున విశ్వాసములో వెనుకడుగు

వేసెను. శారా రాజు యొద్దకు తేబడెను. కాని, దేవుడు ఆమెను హెచ్చించి రక్షించెను. శారా అబ్రాహామును చేరువరకు దేవుడు ఫరో ఇంటిని బహు వేదనలతో బాధించెను. తాను మరియు శారా బెతేలునకు తిరిగి వెళ్ళి "తాను మొదట బలి పీఠమును కట్టినచోట చేరెను. అక్కడ అబ్రాము యెహోవా నామమున ప్రార్థన చేసెను" (ఆది 13:4) ఆమె ఆ ప్రాంతము నుండి తిరిగి వచ్చిన తరువాత వారి మధ్య సంభాషణ ఏమై యుండవచ్చును అని నీకు అనిపిస్తుంది? ఏ మాత్రము సురక్షితము కాని ప్రదేశములో తనను ఉంచినందున తన భర్తను బట్టి ఆమె నొచ్చుకొనియుండవచ్చును అప్పుడు వారిరువురు మధ్య ఎలాంటి వాతావరణము ఉండవచ్చును? అతడు ఆమెను క్షమాపణ కోరియుండెనా? ఒకవేళ ఇదే పరిస్థితులు మరల ఎదురయితే పరిస్థితి ఏమిటి? కొంతమట్టుకు మరల అబ్రాహాము ఇటువంటి బలహీనతలతో వ్యవహరించలేదు. 20 వ అధ్యాయములో, అబ్రాహాము చెరపట్టబడి మరల అదే విధముగా శారా మరొక రాజునొద్దకు తేబడెను. మన పాపమును మనము పూర్తిగా జయించినప్పుడు, అది తిరిగి మనలను లొంగదీసుకొని ఓడిపోజేయును. మనము నేర్చుకొనునట్లు బైబిలు అబ్రాహాము శారాల వంటి వారి పాపమును దాచియుంచలేదు. మనము ఎదిగి మార్చబడునట్లు తన కృప మీద అధారపడువారమను విషయమును గుర్తుచేయుచున్నది.

దేవుడు అబ్రాహామునకు చేసిన గొప్ప వాగ్దానమును శారా వినియుండెను. "నిన్ను గొప్ప జనముగా చేసి నిన్ను ఆశీర్వదించి నీ నామమును గొప్ప చేయుదును, నీవు ఆశీర్వాదముగా నుందువు. నిన్ను ఆశీర్వదించువారిని ఆశీర్వదించెదను; నిన్ను దూషించువాని శపించెదను; భూమియొక్క సమస్తవంశములు నీయందు ఆశీర్వదించబడును" (ఆదికాండము 12:2,3 మరియు గలతీ 3:9-14) ఇదే వాగ్దానము మరల ఆదికాండము 13:14-17 లో చెప్పబడెను. ప్రతిసారి ఈ వాగ్దానము మరింత వివరముగా, లోతుగా చెప్పబడెను. అయితే ఈ వాగ్దానములో అప్పటికి ఇంకా శారా కనని అబ్రాహాము కుమారుని గురించి చెప్పబడెను. తాను వాగ్దానము చేయబడిన కుమారుని గురించి కలవరమునొందెను. తాను దేవుని నామమును కాని మానవ ఆలోచనను బట్టి అది సాధ్యపడదనుకొనెను. సంవత్సరములు గడిచిన కొలది పిల్లలు లేకపోవుట అనునది తనకు భారముగా యుండెను.

కాలము గడిచిన కొలది శారా ఆశను కోల్పోయి పరిస్థితులను తన చేతులలోనికి తీసుకొన్నది. శారా పది సంవత్సరములు కుమారుని కొరకు ఎదురు చూచెను కాని గర్భము దాల్చలేదు. దేవుని వాగ్దానము కొరకు ఎదురు చూడక, అందరి మాదిరిగానే చేసెను. శారా తన దాసియైన హాగరును అబ్రాహామునకిచ్చి, అబ్రాహామును తన బాధకు కారకుడిగా నిందించియుండెను. హాగరును శారా బాధ పెట్టినందున హాగరు పారిపోయెను. దేవుడు తన దూతను హాగరు నొద్దకు పంపి, తనకు వాగ్దానము చేసి శారా యొద్దకు తిరిగి వెళ్ళమని ప్రోత్సహించెను. హాగరు "నన్ను చూచుచున్న దేవుడు – బెయేర్ లహాయిరోయి" అని దేవునికి పేరు పెట్టెను. శారా తరువాత జీవితమంతయు దేవుని నమ్మని పరిస్థితులలో జీవించవలసి వచ్చెను. శారా హాగరు గర్భఫలమయిన ఇష్మాయేలును చూచిన ప్రతిసారి పరిస్థితులను తన చేతిలోనికి తీసుకుంటే కలిగే పరిణామాలు (పర్యావసనములు) జ్ఞాపకము చేసుకొనినది. పాపము దాని పర్యవసానము తెచ్చును. పాపము తన పనిని తాను చేయును. మన జీవితములో మనము ఏదయినా నిర్ణయము తీసుకునే ముందు అది దేవుని చిత్తమా లేదా మన సొంత నిర్ణయమా అని నిర్ధారించుకోవాలి.

ఇష్మాయేలు జన్మించిన తరువాత దేవుడు అబ్రాహామును మరియొక మారు దర్శించి అబ్రాహామునకు చేయబడిన వాగ్దానమును నిర్ధారించెను. ఆదికాండము 17:15 లో శారాయి పేరును శారాగా మార్చెను "ఆమె జనములకు తల్లియై యుండును; జనముల రాజులు ఆమెవలన కలుగుదురని అబ్రాహాముతో చెప్పెను." 19 వ వచనములో మరియొక వాగ్దానమును దేవుడు చేసెను. అదేదనగా అతని భార్యయైన శారా నిశ్చయముగా అతనికి కుమారుడిని కనును. వారతడిని ఇస్సాకు అని పిలిచెదరు. ఇస్సాకు ద్వారా అతని సంతానము కొరకు నిత్యనిబంధనకు అతనిని స్థిరపరచెదను అని దేవుడు చెప్పెను. ఇష్మాయేలు పుట్టిన 13 సంవత్సరముల తరువాత ఈ వాగ్దానము నేరవేర్చబడుట శారా చూచెను. 18 వ అధ్యాయములో దేవుని దూత అబ్రాహాము, శారాను దర్శించి మీదటికి (వచ్చే సంవత్సరము కల్లా) ఈ కాలమున నీ యొద్దకు నిశ్చయముగా మరల వచ్చెదను. అప్పుడు నీ భార్యయైన శారాకు కుమారుడు కలుగునని చెప్పెను. నిజమే శారా నవ్వెను. కుమారునికి ఇస్సాకు అని పేరు పెట్టెను. అనగా "నవ్వు" అని అర్ధము. చివరికి ఆమెకు 95 సంవత్సరముల వయస్సు

నిండినప్పటికిని శారా యొక్క ఆనందము, సంతోషము తన కుమారునియందే ఉన్నది. ఇతడు వాగ్ధానము ద్వారా, దీర్ఘకాలము వేచియున్న తరువాత అద్భుతముగా జన్మించిన కుమారుడు దేవుడు నిజముగా నమ్మదగిన వాడు. దాదాపు 25 సంవత్సరముల నిరాశ, నిస్పృహల తరువాత వాగ్ధానము చేసిన కుమారుడిని దేవుడు అనుగ్రహించెను.

యెహోవాకు అసాధ్యమైనది ఏదైనా యున్నదా? అని ఆదికాండము 18:14 లో వాక్యము చెప్పుచున్నది. శారా ఇస్సాకును తన చేతులలో ఎత్తుకొని, దేవుని నమ్మి, నిరీక్షణతో వేచియున్న ఇన్ని సంవత్సరములు చాలా మూల్యమైనవి అని శారా భావించి యుండవచ్చు కదా? ఆమె విశ్వాసము గుర్తించబడినది మరియు అది తన హృదయములో గొప్ప సంతోషమును కలుగజేసెను. దేవుడు తన వాగ్దానములను మన జీవితములో నెరవేర్చి మన ప్రార్థనలకు జవాబిచ్చినప్పుడు ఆయన పట్ల మన విశ్వాసము అంతకంతకు అభివృద్ధి చెందును. నీవు ఎదుర్కొనుచున్న శోధన ఏమిటి? నీ అనుదిన అవసరములు, కష్టములతో ఇబ్బంది పడుచున్నావా? నీ జీవితములోని పెద్ద సవాలును గుర్తించి గొప్ప విశ్వాసముతో దేవుని తట్టు తిరుగుము. లూకా 1:37 వాక్యములో "దేవుడు చెప్పిన ఏ మాటయైనను నిరర్ధకము కానేరదని" చెప్పబడెను దేవుడు తన వాగ్దానములను నెరవేర్చగల సమర్దుడు, నమ్మకస్థుడు. నీవు ఎత్తిపట్టవలసిన వాగ్ధానము ఏదయినా ఉన్నదా? బైబిలులో 8000 ల వాగ్దానములు ఉన్నవి. దేవుడు నీ జీవితములో పనిచేయునట్లు, దేవునికి నీవు దగ్గరగునట్లు నీకేదయినా వాగ్ధానము ఉన్నదా? దేవుని నిర్ణయకాలము కొరకు నిరీక్షణతో, విధేయతతో మరియు ప్రార్థన పూర్వకముగా వేచియుండవలయును.

**దేవుడు నమ్మదగినవాడు! ఆయన ఎల్లప్పడు తన వాగ్దానములను నెరవేర్చును.**

# పరిశుద్ధ గ్రంథమునందలి మహిళలు

## ఆరవ  అధ్యాయము : హన్నా

**జీవిత సూత్రము: దేవుడు తన పరిపూర్ణమైన చిత్తమును, తన సమయానుకూలముగా జరిగించువాడని మనము తప్పక నమ్మవలయును.**

**మొదటి రోజు**

**1 సమూయేలు 1:1-20 వరకు అధ్యయనము చేయగలరు.**

1. ఈ వాక్యభాగములలో ఎల్కానాను గూర్చి నీవు ఏమి నేర్చుకున్నావు?

2. ఏ పదములు మరియు సరిపోల్చు భావములు హన్నాను గూర్చి చెప్పుచున్నది?

3. ఆమె యొక్క భావముల లాంటి వాటితో నీవు సంబంధము కలిగి యున్నావా?

4. హన్నా తన బాధ ఎక్కడ వ్యక్తపరచినది? తాను చేసినట్లుగా నీవు చేయుచున్నావా?

**రెండవ రోజు**

**ఆదికాండము 11:29-30, 15:2-4, 17:15-19, 18:9-14 అధ్యయనము చేయగలరు.**
**ఆదికాండము 25:19-26 అధ్యయనము చేయగలరు.**
**న్యాయాధిపతులు 13:1-7, 23 – 25 అధ్యయనము చేయగలరు.**
**లూకా 1:5 -17 వరకు అధ్యయనము చేయగలరు.**

1. ఈ యొక్క ఇతర వ్యక్తుల పుట్టుకలకు సమూయేలు యొక్క పుట్టుకకు మధ్య వ్యత్యాసము ఏమిటి?

2. సమూయేలు యొక్క పుట్టుకకు  బాధ్యత ఎవరు?

3. మన పుట్టుకకు  మరియు మన పిల్లలు పుట్టుటకు భాధ్యత ఎవరు? (కీర్తనలు 139:13-16)

4. ప్రతియొక్కరి జీవితము పట్ల ప్రణాళిక (ఉద్దేశ్యము) మరియు విలువలను గురించి ఇది ఏమని బోధించుచున్నది?

**మూడవ రోజు**

**1 సమూయేలు 1:9-18 వరకు అధ్యయనము చేయగలరు.**

1. హన్నా మహోన్నతుడయిన దేవునికి ప్రార్థించినపుడు ఆమె యొక్క  హృదయ స్థితి ఏమిటి?

2. హన్నా విషయములో ఏలీ చేసిన పొరపాటు ఏమిటి?

3. హన్నా మందిరము విడిచి వెళ్ళుచున్నప్పుడు, హన్నా లో ఏ మార్పును మనము చూడవచ్చును?

4. ఈ మార్పునకు గల కారణము ఏమై యుండవచ్చునని నీవు అనుకొనుచున్నావు?

5. నీవు ఈ రోజు సమయము తీసుకొని మహోన్నతుడైన దేవుని యెదుట నీ ఆత్మను కుమ్మరించుము! "మహోన్నతుడైన దేవుడు" అనగా అయన మాత్రమే సార్వభౌముడు, , అయన మాత్రమే పాలించే అధిపతి మరియు అయన ఎన్నటికి మరనివాడు!

**నాలుగవ రోజు**

**1 సమూయేలు 2:21-28 వరకు అధ్యయనము చేయగలరు.**

1. హన్నా తాను చేసిన ప్రతిజ్ఞను ఎలా దేవుని ఎదుట నెరవేర్చినది?

2. దేవునికి అది ఎలా త్యాగపూర్వకమైన బహుమతిగా అనిపించినది?

**అయిదవ రోజు**

**1 సమూయేలు 2:1-11 వరకు అధ్యయనము చేయగలరు.**

1. హన్నా ప్రార్థనను చదివి వాటిలో దేవుని గూర్చి నీవు నేర్చుకున్నవాటి యొక్క జాబితాను మొత్తము వ్రాయుము?
   - A.
   - B.
   - C.
   - D.
   - E.
   - F.
2. దేవుని గూర్చి నీవు నేర్చుకున్న వాటిలో అతి ప్రాముఖ్యమైనది లేదా అర్థవంతమైనది ఏమిటి? ఎందుకు?

**ప్రార్థనలో మన హృదయమును కుమ్మరించుట కొరకు మరియు మన హృదయమును దేవునితో పంచుకొనుట కొరకు దేవుడు మనలను ఆహ్వానించుచున్నాడు.**

# పరిశుద్ధ గ్రంథమునందలి మహిళలు

## ఏడవ  అధ్యాయము : హన్నా

**జీవిత సూత్రము: దేవుడు తన పరిపూర్ణమైన చిత్తమును, తన సమాయనుకూలముగా జరిగించువాడని మనము తప్పక నమ్మవలయును.**

**మొదటి రోజు**

**1 సమూయేలు 2:12-26 వరకు అధ్యయనము చేయగలరు.**

1. సమూయేలు ఎదుగుచున్నప్పుడు మందిరములో ఎటువంటి వాతావరణము ఉండేది?

2. ఏలీ కుమారులకు మరియు సమూయేలుకు మధ్య  ఉన్న ఏ విధమైన వ్యత్యాసం నీకు కనబడుచున్నది?

3. హన్నాకు సమూయేలు చాలా దూరముగా ఉన్నప్పటికి, సమూయేలు యొక్క జీవితములో హన్నా  యొక్క ప్రభావము ఎలా ఉన్నది అని నీవు అనుకుంటున్నావు?

4. ఎవరి యొక్క ప్రభావము (Influence)  నీ జీవితములో అత్యధికముగా ఉన్నది?

5. ఈ రోజు ఎవరి జీవితములో నీ యొక్క ప్రభావము (Influence) చూపుచున్నది?

**రెండవ రోజు**

**1 సమూయేలు 2:27-36 వరకు అధ్యయనము చేయగలరు.**

1. దైవజనుడు ఏలీ వద్దకు తీసుకొని వచ్చిన ప్రవచనము ఏమిటి?

2. ఏలీ దేవునికంటే ఎక్కువగా ఎవరిని ఘనపరిచాడు? (29 వ వచనము)

3. మందిరములోని పాపము కొరకు దేవుడు ఎవరిని బాధ్యులను చేసాడు?

**మూడవ రోజు**

## 1 సమూయేలు 3:1-14 వరకు అధ్యయనము చేయగలరు.

1. మెదటి వచనములో, సమూయేలు జీవించిన కాలమును గూర్చి మనకు ఏమి తెలుపుచున్నది?

2. సమూయేలు దేవుని యొక్క స్వరమును గుర్తించగలిగాడా?

3. ఏలీ సమూయేలుతో దేవుని స్వరమునకు ఎలా జవాబునివ్వమని చెప్పాడు?

4. దేవుని యొద్ద నుండి సమూయేలుకు వచ్చిన సందేశం ఏమిటి?

5. ఆ సందేశము ఏలీని ఆశ్చర్యపరిచినదా? (మరల 1 సమూయేలు 2:30:34 చూడుడి.)

**నాలుగవ రోజు**

**1 సమూయేలు 3:15-18 వరకు అధ్యయనము చేయగలరు.**

1. సమూయేలు యవ్వనస్తుడిగా ఎదుర్కొనిన క్లిష్టమైన పరిస్థితులను వివరించుము?

2. సత్యము కొరకు నీవు ఎప్పుడయినా నిలబడ్డావా? అయితే వివరించుము.

**అయిదవ రోజు**

**1 సమూయేలు 3:19-21 వరకు అధ్యయనము చేయగలరు.**

1. సమూయేలు తన విధేయత కలిగిన హృదయము ద్వారా దేవుని వద్ద నుండి ఎటువంటి దీవెనలు పొందుకొనెను?

2. సమూయేలుకు వాడబడిన మరియొక పేరు ఏమిటి?

3. ప్రవక్త అనగా నీవు ఏమి అనుకొనుచున్నావు?

**ఆరవ రోజు**

**అధ్యాయము ఆరు మరియు ఏడు: హన్నా- క్లిష్టమైన సమయములలో కూడా దేవుడిని నమ్ముట**

**మూల వాక్యము: 1 సమూయేలు 1 :3**

**జీవిత సూత్రము: దేవుడు తన పరిపూర్ణమైన చిత్తమును, తన సమాయనుకూలముగా జరిగించువాడని మనము తప్పక నమ్మవలయును.**

**సారాంశము:** సంతాన లేమితో యున్న హన్నా తన జీవితములో దేవుని తలంపులు మానవుని తలంపుల వంటివి కావని నేర్చుకుంది. హన్నా అనే పేరునకు కృప అని అర్ధము. ఆమె పేరునకు తగినట్టే హన్నా యొక్క జీవితము దేవుని కృపతో నింపబడి సర్వశక్తున్ని ఆరాధించేదిగా యున్నది. 1 దినవృత్తాంతములు 6:22-28 మరియు 31-38 ప్రకారము హన్నా భర్త ఎల్కానా, ఎఫ్రాయిము పర్వతములనుండి వచ్చిన ఒక ఎఫ్రామీయుడు. ఆయన లేవి గోత్రమునకు చెందినవాడు మరియు మోషే అహరోను సంతతివాడు. ఇశ్రాయేలు వంశములో లేవి గోత్రమువారు మాత్రమే దేశములో ఏ స్వాస్థ్యము లేకుండా, ఎందులోనూ పాలు లేనివారిగా యున్నారు. దేవుడే వారికి స్వాస్థ్యము ఆయనే వారికి పాలు (సంఖ్యాకాండము 18:20) .

ప్రత్యక్షపు గుడారములో నిత్యము దేవునికి సేవచేసేవారిగా లేవి గోత్రములవారు యున్నారు. ప్రత్యక్షపు గుడారము షిలోహులో యున్నది. హన్నా మరియు ఆమె భర్త అయిన ఎల్కానా యిద్దరునూ ప్రతీ సంవంత్సరము దేవునిని ఆరాధించుటకు మరియు మ్రొక్కుబడులు చెల్లించుటకు ఈ ప్రత్యక్షపు గుడారమునకు వెళ్తూ ఉంటారు. అబ్రాము భార్య అయిన శారాయినకు మాదిరిగానే హన్నాకు కూడ పిల్లలు లేరు. పిల్లలు లేని వారిని ఆనాటి సమాజము బహు చులకనగా చూసేవారు. వంశపు పేరును నిలబెట్టుటకు, వంశాన్ని కొనసాగించుటకు సంతానము కలగడము అనేది ప్రాముఖ్యమైన విషయముగా ఆనాటి సమాజము అభిప్రాయపడినది. కాని హన్నాకు సంతానము లేదు. ఆమె అవమానానికి తగ్గట్టు ఎల్కానా రెండవ భార్య అయిన పెనిన్నా ఆమెను విసిగిస్తూ ఆమెకు కోపము పుట్టించుచు వచ్చెను.వాస్తవమునకు బహుభార్యత్వము అనునది కుటుంబ జీవితములో దేవుని ప్రణాళిక ఎంత మాత్రము కాదు ఎందుకనగా దాని వలన అనేకమైన సమస్యలు, ఇబ్బందులు ఎదురవుతాయి. నెమ్మది ఎంతమాత్రము ఉండదు.

యెహోవాయే ఆమెకు సంతులేకుండా చేసెను అని 5,6 వచనాల ద్వారా మనము తెలుసుకోవచ్చును. ఇక్కడ గమనించాల్సిన విషయము ఏమిటంటే హన్నాను సంతులేనిదిగా చేసినది సాతాను కాదు. మనకు నచ్చలేదు కదాయని అది దేవుని ఏర్పాటు కాదు అని మనము అనుకోకూడదు. దేవుని ఆలోచనలు మానవుని ఆలోచనల కంటే ఎంతో ఘనమైనవి. కష్టముల ద్వారా దేవుడు హన్నాకు ఎంతో నేర్పించాలని ఉద్దేశించాడు. సముయేలు అనే ప్రవక్తను లోకమునకు తెచ్చుటకు దేవుడు మంచి సమయాన్ని నిర్ణయించాడు.

మొదటి అధ్యాయము నుండి హన్నాను గూర్చిన విషయాలు ప్రారంభమైయ్యింది. ఎంతో దుఖము, హృదయ ఆవేదనతో హన్నా తన హృదయాన్ని ప్రభు సన్నిదిలో నీటిని కుమ్మరించినట్లుగా కుమ్మరించినది. లోకానికి కాక దేవునికి తన దుఖాన్ని కనపరచుకుంది. "నన్ను మరువక జ్ఞాపకము చేసుకో" అని దేవునికి సమీపమయ్యే ప్రార్ధన చేసింది. మగ పిల్లను దయచేసిన యెడల వానిని యెహోవాకు అప్పగిస్తాను అని మరియు వాని తలపై క్షౌరపుకత్తి యెన్నటికి రానియ్యను అని దేవుని సన్నిదిలో మ్రొక్కుబడి చేసుకుంది. హన్నా ఈ నాజీరు మ్రొక్కుబడిని బహుశా తన వలె సంతానము లేక బాధపడిన సమ్సోను తల్లి యొద్ద నుండి నేర్చుకున్నట్టున్నది (న్యాధిపతులు 13). దేవుని సన్నిదిలో గడుపుతూ తన విశ్వాసమును వృద్ధిచేసుకుంటూ హన్నా ఆ రోజంతా దేవుని జవాబు కొరకు ఎంతో ఓపికతో ఎదురుచూసింది. దేవును సన్నిదిలో గడుపుట ద్వారా హన్నాలో ఎంతో మార్పు వచ్చింది. ఆమె తన భారమును పొగొట్టుకున్నది. దేవుని సన్నిధిలో ఎంత గడుపుతామో

అంత మేలు జరుగుతుంది. మన విశ్వాసము, మన ఆత్మీయ జీవితము, ప్రార్ధనా జీవితము అన్నియూ దేవుని సన్నిదిలో గడుపుట ద్వారా వృద్ధి చెందుతాయి. దేవుడిని అన్నిటికన్నా పై స్థాయిలో పెట్టుట ద్వారా మన ప్రార్ధనా జీవితము ఒక నూతన స్థాయిని పొందుకుంటుంది. ప్రార్ధించుటకు కొన్ని ఉపయోగపడే మాటలు లేఖనాలలో కనుగొనవచ్చు (కీర్తనలు 119:140).

దేవుడు హన్నా ప్రార్ధన ఆలకించి, ప్రార్ధనకు జవాబు ఇచ్చినప్పుడు హన్నా కృతజ్ఞతా భావముతో దేవునికి స్తుతులు చెల్లించినది. దేవున్ని స్తుతిస్తూ హన్నా తాను పాడిన పాట ద్వారా దేవుని పరిశుద్ధతను, ఆయన మంచితనాన్ని, ఆయన అధికారాన్ని, ఆయన జ్ఞానాన్ని, మరియు ఆయన శక్తిని కొనియాడింది. ఒక రక్షకుడిగా, సృష్టికర్తగా, సర్వశక్తిగల న్యాయాధిపతిగా వర్ణించుచూ దేవుడిని ఆరాధించింది. తాను నమ్మిన దేవున్ని పూర్తిగా విశ్వసించుతూ ఎంతో నమ్మకముతో లోకము వైపు కాక దేవుని వైపు తన కనులను నిలిపింది. తనను ప్రేమించిన దేవుడిని ప్రేమించింది, మరియు దేవుని ప్రేమను ప్రార్ధన ద్వారా పొందుకున్న తన కుమారుడైన సమూయేలుపై కూడ చూపగలిగినది.

తాను చేసిన మ్రొక్కుబడికి హన్నా లోబడింది. దేవునికి భయపడుతూ ఎంతో నమ్మకముగా యున్నది. మందిరములో దేవుని సేవకై సమూయేలును సమర్పించినప్పుడు సమూయేలు వయస్సు మూడు సవంత్సరాలు. చివరికి హన్నా తన విధేయత ద్వారా, తన గొప్ప విశ్వాసము ద్వారా ఇశ్రాయేలు జనమునకు మొదటి ప్రవక్తను మరియు చివరి న్యాయాధిపతిని అందించగలిగింది. చిన్ననాటి నుండే సమూయేలును దేవుని సేవకై హన్నా సిద్దపరచినది. హన్నా యొక్క సద్గుణమైన ప్రభావము సమూయేలుపై పడింది. సమూయేలును తనకు దూరముగా పంపుటకు తల్లి హృదయము ఎంతో బాదపడియుండవచ్చును. హన్నా నుండి మనము నేర్చుకునేది చాలా యున్నది. దేవుడు హన్నా చేసిన మ్రొక్కుబడిని గౌరవించాడు. కంటికిరెప్పలా కాపాడుతూ శ్రమల కాలములో సత్యానికి సాక్షిగా నిలువబడుటకు సమూయేలును దేవుడే సిద్దపరిచాడు. దేవుడు హన్నాను దీవించి, ఆమెను దర్శించాడు. హన్నాకు అటు తరువాత ఐదుగురు పిల్లలు కలిగారు (1సమూయేలు 2:21). విశ్వాసము కలిగిన ఈ స్త్రీ మనకు మాదిరిగా యున్నది. కష్ట సమయాలలో, అవమానకరమైన సంధర్భాలలో అదృశ్యమైన దేవునిపై ఆమె కనపరచిన విశ్వాసము ఎంతో గొప్పది. మనము కూడ అలాంటి దృఢమైన విశ్వాసాన్ని కనపరస్తూ దేవుని మహిమ కొరకై దేవుని ఆశీర్వాదములను పొందుకుంటూ మన ఆత్మీయ జీవితమును కొనసాగించుదాము.

**సమూయేలు ఒక ప్రవక్త, ఒక యాజకుడు, ఇశ్రాయేలు జనమునకు చివరి న్యాయాదిపతి. ఆయన కాలములో స్త్రీ మరియు పురుషులు దేవుణ్ణి ప్రతిబింబించాలని దేవుడు ఎదురుచూచాడు.దేవుని వాక్యము ద్వారా నీవు ఈ దినము ఆయన స్వరమును వినుచున్నావా?**

# పరిశుద్ధ గ్రంథమునందలి మహిళలు

## ఎనిమిదవ  అధ్యాయము : రూతు

**జీవిత సూత్రము:** మనము మన వెలిచూపును బట్టి గాక విశ్వాసమును బట్టి నడవాలని దేవుడు కోరుకొనుచున్నాడు

**మొదటి రోజు**

**రూతు ఒకటవ అధ్యాయమును అధ్యయనము చేయగలరు.**

1. నయోమి మరియు ఆమె భర్త ఎందుకు మోయాబులో నివసించడానికి వెళ్ళారని నీవు  అనుకొనుచున్నావు?

2. 3-5 వచనములలో, మోయాబులో వారు నివసించిన 10 సంవత్సరముల కాలములో ఏమి జరిగినది?

3. 11-21 వచనములలో, నయోమి అధిగమించిన దుఖ:ములను వివరించుము?

4. యాకోబు 1:2-5 వాక్య ప్రకాశములో నయోమి యొద్ద నుండి మనము ఏమి నేర్చుకొనవచ్చును?

5. నీ జీవితములో  మరియు నీ కుటుంబములో  నీవు ఆశించిన కార్యాలు నెరవేరకపోతే నీవు ఎలా స్పందిస్తావు?

6. ఈ అధ్యాయములో రూతును గురించి మనము ఏమి నేర్చుకొనవచ్చును?

7. రూతు తన స్వంత పట్టణమును, కుటుంబమును మరియు ఆమె యొక్క దేవుళ్ళను విడుచుటకు గల కారణములు ఏమిటి అని మీరు అనుకుంటున్నారు?

8. దేవుని పిలుపును వెంబడించడానికి అనేక మార్లు త్యాగము చేయడము అవసరము అని నీవు అనుకోనుచున్నావా? 2 వ పేతురు పత్రికలో పేతురు దీనిని గురించి ఏమి చెప్పాడు?

9. దేవుని గురించి మనము ఏమి నేర్చుకొనవచ్చును మరియు నయోమి పట్ల దేవుని భద్రత మరియు తన ప్రజల పట్ల భద్రతను గురించి మనము ఏమి నేర్చుకొనవచ్చును?

**<u>రెండవ రోజు</u>**

**రూతు 2వ అధ్యాయమును అధ్యయనము చేయగలరు.**

1. రూతు ఏ పని చేయుచున్నది మరియు అది ఎవరి పొలము?

2. ఆ దినమున దేవుడు రూతును ఆపొలములోనికి నడిపించాడని నీవు నమ్ముచున్నావా?

3. ఈ అధ్యాయములో బోయజు గురించి మనము ఏమి నేర్చుకొనవచ్చును?

4. బోయజు రూతుని గూర్చి ఏమి విన్నాడు? (11 వచనము)

5. బోయజును రూతు యొక్క బాహ్య సౌందరము లేదా అంతరంగ సౌందర్యము ఆకర్షించియున్నదా?

6. 20వ వచనములో, నయోమి తనును సంరక్షించినందుకు మరియు తనను చూసుకున్నందుకు ఎవరిని మహిమ పరచినది?

**<u>మూడవ రోజు</u>**

**రూతు 3వ అధ్యాయమును అధ్యయనము చేయగలరు.**

1. 3-4 వచనములలో నయోమి రూతుకి చెప్పిన నియమములు ఏమిటి?

2. 11వ వచనములో రూతును గురించి పట్టణముమలో ఏమి తెలియును?

3. రూతుకు బోయజు తెచ్చిన బలమైన సమస్య ఏమిటి?

**<u>నాలుగవ రోజు</u>**

**రూతు 4వ అధ్యాయమును అధ్యయనము చేయగలరు.**

1. వారు నివసించు స్థలములో రూతు మరియు నయోమికి (విధవరాండ్రకు) విధించిన ఆచారము ఏమిటి?

2. సామెతలు 31:10-31 వాక్య భాగములోనున్న కొన్ని స్వభావములు రూతు జీవితములో కూడా కలిగియున్నది వాటిని వివరించుము?

**<u>అయిదవ రోజు</u>**

**రూతు 4వ అధ్యాయమును అధ్యయనము చేయగలరు.**

1. నయోమి తన ప్రజల యొద్దకు మరియు తన దేవుడి వద్దకు తిరిగి వచ్చుటను బట్టి దేవుడు ప్రతిఫలము ఇచ్చియున్నాడా?

2. నయోమి తన మనుమడు అయిన ఓబేదుకు ఆమె యొక్క దేవుడు ఎంత గొప్ప వాడు అనియు మరియు ఎంత సహాయకుడనియు మరియు ఆమె యొక్క కష్టకాలములలో ఎలా సహాయము చేసాడనియు ఈ విషయములన్నియు ఏ విధముగా తెలియపరచి ఉండవచ్చును?

3. రూతు నయోమితో తిరిగి నయోమి జనముల దగ్గరికి మరియు నయోమి దేవుని దగ్గరికి రావడాన్ని బట్టి పొందుకున్న కొన్ని ఆశీర్వాదములు వ్రాయుము?

4. మత్తయి 1:5-6 నుండి ఎవరి పేర్లు నీవు గుర్తించావు? ఇది ఎలా ముఖ్యముగా ఉన్నది?

5. యాకోబు 1:27 చదివి, ఈ వాక్య చరిత్రలో "సత్యమైన మతము" ను గురించి నీవు ఏమి అనుకొనుచున్నావు?

**<u>ఆరవ రోజు</u>**

**ఆరవ అధ్యాయము: రూతు - విమోచన యొక్క సౌందర్యము**

**మూల వాక్యము: రూతు గ్రంథము**

**జీవిత సూత్రము:** మనము మన వెలిచూపును బట్టి గాక విశ్వాసమును బట్టి నడవాలని దేవుడు కోరుకొనుచున్నాడు

## సారాంశము:

రూతు గ్రంథము కేవలము 85 వచనముల చక్కటి దృఢమైన ప్రేమ కథగా చెప్పుకోవచ్చును. ఇది ఒక అసాధారణమైన స్త్రీ యొక్క నిజ అనుభవాన్ని గూర్చి వర్ణించిన చారిత్రాత్మకమైన ప్రేమ కథ. ఈ గ్రంథములో లిఖించబడిన పేర్లలో కూడ చక్కటి మర్మములు దాగియున్నాయి. మానవుని ప్రతి ఆవేదనలను వర్ణిస్తూ, ఆ ఆవేదనను దేవుడు ఏలాగున హృదయ సంతోషముగా మార్చగలడో యనే విషయములను మనము ఈ గ్రంథములో చూడవచ్చును. ఇది ఈ రోజు మనకు ఎంతో ప్రోత్సాహకరముగా ఉన్నది అని చెప్పుటకు సందేహము లేదు.

న్యాయాధిపతుల గ్రంథము తరువాత పుస్తకముగా అనగా ముగింపులో రూతు యొక్క చరిత్ర ప్రారంభము అవ్వడము మనము చూడవచ్చును. దావీదునకు దాదాపు వంద సవంత్సరాల ముందు ఈ సంగతులు జరిగాయి. దేవుని యొక్క ధర్మశాస్త్రము యెడల అరాచకత్వము, అయోమయము, దేవుని యెడల బయభక్తులులేని దినాలవి. ఆ దినములలో ఇశ్రాయేలీయులకు రాజు లేడు, ప్రతి వాడును తన తన ఇష్టానుసారముగా ప్రవర్తించుచువచ్చెను (న్యాయాధిపతులు 21:25). సరిగ్గా ఇదే సమయాలలో ఎలీమెలెకు మరియు అతని భార్య నయోమిలు మనకు పరిచయమౌతారు. వారికి ఇద్దరు కుమారులు.

ఎలీమెలెకు అనే పేరునకు *"దేవుడు నా యొక్కరాజు"* అనే అర్థము. నయోమి విశ్వాసము మరియు అమె క్రియలు అన్నియు అమె ఒక శ్రద్ధాభక్తులు కలిగిన యూదురాలు అనే విషయమును తెలియపరుస్తాయి. ఎలీమెలెకు యొక్క కుటుంబము మొదట బేత్లెహేములో ఉన్నట్లుగా మనము చూడవచ్చును. అది ఆదికాండము 35:19 ప్రకారము యాకోబు భార్య అయిన రాహేలును పాతిపెట్టిన బేత్లెహేము. ఆశ్చర్యకరముగా ఇది దావీదు యొక్క స్వస్థలముగా మరియు ప్రాముఖ్యముగా ఈ బేత్లెహేము, మెస్సియా అనబడిన యేసు ఈ లోకములో జన్మించిన స్థలము.

కరువు కాలములలో ఎలీమెలెకును అతని కుటుంబమును మోయాబు దేశమునకు వలస వచ్చారు. లోతునకు తన మొదటి కుమార్తె ద్వారా కలిగిన సంతానము యొక్క ప్రజలే ఈ మోయాబీయులు. లోతునకు తన మొదటి కుమార్తె ద్వార కలిగినవాని పేరు మోయాబు. లోతు అబ్రాహాము యొక్క సహోదరుని యొక్క కుమారుడనే విషయము మీకు గుర్తుకు ఉన్నదా! అయినప్పటికి కూడ అబ్రాహాము యొక్క వారసులైన ఇశ్రాయేలులకు మరియు మోయాబు ప్రజలకు కొంత వైరము నడుస్తూనే యున్నది. మోయాబీయులు బయలు దేవతలను మరియు ఇతర హేయమైన దేవతలను పూజించేవారు (1రాజులు 11:7, సంఖ్యాకాండము 25:3). బైబిలు యొక్క దేవుడిని మరియు ఒక్కడే ఒక్కడైయున్న నిజ దేవున్ని వారు మరచిపోయారు. దేవుడిగా తన్ను తాను మానవునికి కనపరచుకోగలడు మరియు దానిని గ్రహించే హృదయమును కూడా దేవుడు మానవుడికి ఇచ్చాడు. రోమా పత్రిక మొదటి అధ్యాయము ప్రకారము దేవుడిని గుర్తించే హృదయము కలవాడిగా దేవుడు మానవుడిని తయారు చేసాడు. రోమా 1:20 " ఆయన అదృశ్య లక్షణములు, అనగా ఆయన నిత్యశక్తియు దేవత్వమును, జగదుత్పత్తి మొదలుకొని సృష్టింపబడిన వస్తువులను ఆలోచించుటవలన తేటపడుచున్నవి గనుక వారు నిరుత్తరులై యున్నారు." కాని అంతిమముగా నిర్ణయము తీసుకోవలసినది మానవుడు మాత్రమే. దేవుడిని తన హృదయములోనికి స్వీకరించుకవాలా వద్దా అన్నది మానవుని నిర్ణయముపై ఆధార పడి యున్నది. "దేవునియొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడనియు మొదట నమ్మాలి" అని హెబ్రీ 11:6 స్పష్టము చేసింది.

మోయాబునకు వచ్చిన కొన్ని దినములలోనే ఎలీమెలెకు కుటుంబములో విషాద క్రియలు చోటు చేసుకున్నాయి. మొదట కుటుంబ యజమాని ఎలీమెలెకు చనిపోయాడు. అప్పుడు నయోమి విధవరాలు అయ్యింది. అటుతరువాత నయోమి ఇద్దరు కుమారులు మోయాబు స్త్రీలను పెండ్లి చేసుకున్నారు, అది జరిగిన కొద్ది దినములకే ఒకరి తరువాత మరొకరు ఇద్దరు కుమారులు చనిపోయారు. యూదులు మోయాబు స్త్రీలను పెండ్లి చేసుకోవడము ద్వితీయోపదేశకాండము 7:3 ప్రకారము నిషేదించబడిన చర్య. ఎందుకనగా వారు వీరి హృదయమును దేవునికి విరుద్ధముగా త్రిప్పుతారు. (రూతు 1:3,4) చివరికి కుటుంబములో ముగ్గురు స్త్రీలు విధవరాలుగా ఉండుట అనే విషయముతో మన యొక్క ఈ చరిత్ర మొదలైనట్లుగా మనము చూడవచ్చును.

రూతు 1:12,13 వాక్య భాగములలో చాలా భయంకరమైన మరియు నిరాశ కలిగిన పరిస్థితులు మనము చూడవచ్చును. అలా రోజులు గడుస్తున్నాయి. కొన్ని రోజుల తరువాత నయోమికు కొంత ఊరట కలిగించే వార్త వినబడింది. అదేమనగా వారికి ఆహారమిచ్చుటకు యెహోవా యూదాలోని తన జనులను దర్శించెనని ఆమె మోయాబు దేశములో వినెను గనుక నయోమి తిరిగి తన యొక్క దేవుడును మరియు తన ప్రజలకు సమస్తమును సమకూర్చువాడైన దేవుని యొద్దకు అనగా మోయాబు దేశమును విడిచి యూదాకు వెళ్లుటకు మరియు ఆమెయు ఆమె కోడండ్రును వారి వారి గృహములకు పంపి నయోమి స్వస్థలమైన బెత్లెహేమునకు తిరిగి వెళ్ళాలి అని అనుకున్నది కాని ఆమె ఇద్దరు కోడళ్ళు మాత్రము మేము కూడా నీతోనే వస్తాము అని ఆమెతో పాటే బయలుదేరారు. కాని వారు మోయాబు నుండి కొంత దూరము ప్రయాణమును కొనసాగించిన తరువాత ఓర్పా యొక్క మనసు మోయాబు లోనే ఉండడము నయోమి చూచినది. అప్పుడు నయోమి ఓర్పాకు ముద్దు పెట్టి ఆమెను తిరిగి మోయాబుకు పంపివేసినది. కాని రూతు మాత్రము నయోమిని హత్తుకొని తనతోనే నడచింది.

యేసు క్రీస్తుల వారి విషయములో రెండు విభిన్నమైన తీర్మానములను మనము ఇక్కడ గమనించవచ్చును. చాలా సార్లు ఇద్దరు వ్యక్తులు ఒకే సమయములో, ఒకే రకమైన శ్రమల మధ్యలో తమ తీర్మానములను దేవుని సత్యము కొరకు యేసుక్రీస్తు కు తీర్మానములను చేయుట మనము చూస్తాము. వారిరువురి తీర్మానములు మనకు కనబడుతూనే ఉంటాయి. అయితే వారిలో ఒకరిది ఆత్మ చేత నడిపించబడి తీసుకునే తీర్మానము, మరొకరిది పరిస్థితులను బట్టి భావోద్రేకములతో తీసుకునే నిర్ణయము. అందులో ఆత్మ చేత నిర్ణయము మరియు తీర్మానము చేసే వ్యక్తి దేవుని యొక్క మహిమను చూపించేదిగా మరియు వారి యొక్క నిరీక్షణను నేరవేర్చిదిగా ఉండును. ఆ పరిస్థితిలో మనము ఆ తీర్మానము నిజమైన తీర్మానమా లేదా ఆవేశముతో చేసే తీర్మానమా మనము గ్రహించలేము మరియు తేడాలను గుర్తించలేము. వారు ముందుకు వెళ్ళాలని ప్రత్యేకముగా క్రైస్తవ జీవిత మార్గములో ముందుకు నడవాలని ఆశ పడ్డారు కాని ఒకరు నడవలేక, ముందుకు సాగలేక వెనుకకు వెళ్లి పోయారు. తుదకు, ఆ ఒకరుగా ఓర్పా ఆగి వెనుకకు వెళ్ళినది. ఆమె తన ప్రజల వద్దకు మరియు తన దేవుళ్ళు మరియు దేవతల వద్దకు వెళ్ళిపొయినది. ఆమె అప్పటి వరకు తన ప్రజలతో మరియు తన దేవుళ్ళతోనే జీవితాన్ని కొనసాగించినది. కాని మనము రూతు విషయములో మాత్రము అద్భుతమైన తీర్మానమును 16 వ వచనములో మనము చూడవచ్చును. "నీవు వెళ్లు చోటికే నేను వచ్చెదను" ఆమె తన అత్తను విడిచి వెళ్ళడానికి ఏ మాత్రము ఇష్టపడలేదు రూతు 1:16 వచనము రూతు గ్రంథము అంతటికి ప్రాముఖ్యమైన మూల వాక్యముగా ఉన్నది. "నీవు వెళ్లు చోటికే నేను వచ్చెదను, నీవు నివసించుచోటనే నేను నివసించెదను, నీ జనమే నా జనము నీ దేవుడే నా దేవుడు" అనే నిబద్ధతను రూతు నయోమి పట్ల చూపించింది (రూతు 1:16). రూతు ఒక అన్య కుటుంబములో జన్మించినప్పటికి కూడ నయోమి యొక్క ప్రభావము ఆమెపై పడింది. నయోమి యొక్క దేవుడు ద్వారా రూతు ఆకర్షించబడినది.రూతు అన్య కుటుంబములో జన్మించప్పటికి అన్య సాంప్రదాయములో పెరిగినప్పటికికూడ ఆమె అత్తయిన నయోమి మరియు ఆమె కుటుంబము ఆమెను చాలా శక్తివంతముగా ప్రభావితము చేసారు. అది ఆమె జీవితములో ముద్రించబడినది. రూతు మోయాబులోని విగ్రహాల వైపు కాక, నిజ దేవుని వైపు నడవడానికి నిశ్చయించుకున్నది. సామెతలు 13:12 ప్రకారము "కోరిక సఫలము కాకుండుటచేత హృదయము నొచ్చును" అని వ్రాయబడినది కాని అలా రూతు హృదయము నొచ్చుకొని వెనుకకు వెళ్ళలేదు. మరియు నయోమి తన కోడలి మీద తన ప్రభావమును అనగా తాను కలిగియున్న దేవుడిని తన కోడలికి చూపించి ఆ దేవుని వద్దకు ఆమెను ఆకర్షించినది. మరి ఈ రోజు క్రీస్తును అంగీకరించిన నీవు జనమును దేవుని వైపు త్రిప్పే స్త్రీగా యున్నావా లేక క్రీస్తు నుండి దూరము చేసే స్త్రీలా యున్నావా?

తనకున్న అనుకూలమైన వాటిని అన్నింటిని విడచిపెట్టి రూతు నయోమి వెంట వెళ్లడము గొప్ప విషయము మరియు చాలా విలువైనది కూడా. తన స్వంత ప్రదేశమును విడచి తనది కానటువంటి ప్రదేశములో పరవాసిగా యుండుటకు తనను తాను సిద్దపరచుకుంది.ఆ క్లిష్టమైన పరిస్తితుల మధ్యలో అన్నింటిని కోల్పోయి పేదరికము మధ్యలో ఆమె వెళ్ళడానికి నిర్ణయించుకుంది. తాను తీసుకొనిన ఈ నిర్ణయము ద్వారా ప్రతికూలమైన పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుంది అనే సంగతి తెలిసినప్పటికినీ రూతు తన అత్త అయిన నయోమి నమ్మిన నిజ దేవునిపై నమ్మకము యుంచింది. తన ప్రాణము దక్కించుకొనువాడు దాని పోగొట్టుకొనును గాని నా నిమిత్తము తన ప్రాణము పోగొట్టుకొనువాడు దాని దక్కించుకొనును అని మత్తయి 10:39 చెప్పకనే చెప్పింది. నిజమైన జీవితమును జీవించుట అనగా మనము క్రీస్తుకు అమ్మబడుటయై యున్నది ఈ లోకములో అది సాధ్యము కాదు.ఒకవేళ మనము ఆయనను వెంబడించాలి అని నిర్ణయించుకుంటే మనము సమాజము నుండి లోకము నుండి దూరముగా ఇంకా కొన్ని సార్లు మన

గృహములను(కుటుంబములను) మరియు స్నేహితులను కూడ విడిచి పెట్టి దూరముగా జీవించవలసి వస్తుంది. నేడు క్రీస్తు కొరకు నీవు నిలువబడగలిగే ధైర్యము నీకు ఉన్నదా?

ఆ ఇద్దరు స్త్రీలు బెత్లెహేమునకు రాగా అక్కడి ప్రజలతో నయోమి అనే పేరుతో తనను పిలువవద్దని సర్వశక్తుడు ఆమెకు చాలా దుఃఖము కలుగజేసెను కావున ఆమెను మారా అనే పేరుతో పిలవాలని నయోమి కోరింది. నయోమి రూతు తో 1:20 లో నన్ను నయోమి (మధురము) అని పిలువక నన్ను మారా (చేదు) అనుడి అని చెప్పినది. మనము ఎప్పుడైతే ఒత్తిడి మధ్యలో మరియు ఇబ్బందుల మధ్యలో ఉంటామో అప్పుడు మన జీవితము చేదుగా ఉంటుంది కాని, అది ఎప్పటికి చేదుగా ఉండదు కాని క్రీస్తులో అది మనలను నిశ్చయ పరచుటకు దోహదపడును. మనము దేవుని యొక్క హస్తమును నమ్ముట నేర్చుకోవాలి. నయోమి కూడ తన జీవితములో ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుందని ఊహించలేదు. తెలియని ప్రజలు, అవాంచనీయ సంఘటనలు మరియు కష్టతరమైన పరిస్తితులు మధ్యలో కాని ఆమె ఎదుగుట కొరకు లేదా ముందుకు సాగుటకు అనగా తిరిగి యూదా కు వెళ్ళుటకు దేవుడిని అధికముగా నమ్మినట్లుగా మనము చూడగలము. అలాంటి పరిస్థితుల మధ్యలో చివరకు ఆమె రూతు 1:6 లో "వారికి ఆహారమిచ్చుటకు యెహోవా తన జనులను దర్శించెనని ఆమె మోయాబుదేశములో వినెను గనుక మోయాబు దేశము విడిచి వెళ్లుటకై ఆమెయు ఆమె కోడండ్రును ప్రయాణమైరి." అప్పుడు నయోనికి లేవీ కాండము 19:9,10, 23:22 వాక్యభాగములలోని దేవుని యొక్క సమకూర్పు, కనికరము మరియు పంట ను పూర్తిగా కోయకుండా బీదలకు దానిని విడిచి పెట్టాలి అని మోషే చెప్పిన ధర్మశాస్త్రము యొక్క విషయాలు ఆమెకు జ్ఞాపకము వచ్చినది.

రూతు గ్రంధములోని మొదటి అధ్యాయములో చేదైన పరిస్థితులను గూర్చి చూసాము, కాని రెండవ అధ్యాములోనికి వచ్చేసరికి కృపను మరియు కృప యొక్క కార్యాలను మనము చూడవచ్చును. నయోమి పెనిమిటికి ఒక బంధువు వున్నాడు. అతడు చాల ఆస్తిపరుడు మరియు అతడు ఎలీమెలెకు వంశపువాడు, అతని పేరు బోయజు (రూతు **2:1**). బోయజు అనగా "బలము" అని అర్ధము. దేవుడే రూతును బోయజు పొలము యొద్దకు చేర్చి అతని కనికరము రూతుపై యుండేలా చేసాడు. రూతు 2:9 "వారు కోయుచేను కనిపెట్టి వారిని వెంబడించుము, నిన్ను ముట్టకూడదని ¸ౌవనస్థులకు ఆజ్ఞాపించియున్నాను, నీకు దాహ మగునప్పుడు కుండలయొద్దకు పోయి పనివారు చేదిన నీళ్లు త్రాగుమని చెప్పెను."

ఒక పేదరాలు, అన్య స్త్రీ అయిన తనకు బోయజు ఎంతో కృపను దయను చూపుతున్న దానిని గమనించినప్పుడు రూతుకు అది ఆశ్చర్యము అనిపించింది. యెహోవా నీవు చేసినదానికి ప్రతిఫలమిచ్చును; ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా రెక్కలక్రింద సురక్షితముగా నుండునట్లు నీవు వచ్చితివి; ఆయన నీకు సంపూర్ణమైన బహుమాన మిచ్చునని బోయజు రూతును దీవించినట్టుగా మనము **2:11,12** లో చూడవచ్చు. ఆమె తన వారిని తన దేవతలను తన ఆచార పద్ధతులను సహితము విడచి పెట్టి నిజ దేవుడిని ఆశ్రయించడము గొప్ప విషయమని ఆమెను అభినందించాడు..

రూతు రోజంతా ఆ పొలములో చాలా కష్టపడి అసలు సంపాదించే దాని కంటే కూడ నాలుగంతలు ఎక్కువ సంపాదించినది. రూతు పనిచేయునది బోయజు యొక్క పొలములో అని నయోమి గమనించినప్పుడు దేవుని హస్తము వారి జీవితములో బలముగా పనిచేయుచున్నది అని గుర్తించినది.ఎందుకనగా బోయజు ఆమె యొక్క సమీప బంధువై యున్నాడు! నయోమి యొక్క హృదయములో గొప్ప నిరీక్షణ ను కలిగి యున్నది. దానిని రూతు 2:20 లో " నయోమిబ్రదికియున్న వారికిని చచ్చినవారికిని ఉప కారము చేయుట మానని యితడు యెహోవాచేత ఆశీర్వదింపబడునుగాక అని తన కోడలితో అనెను. మరియు నయోమిఆ మనుష్యుడు మనకు సమీపబంధు వుడు, అతడు మనలను విడిపింపగల వారిలో ఒకడని చెప్పగా" ఆమె చెప్పినది. మరియు రూతు 2:12 లో " యెహోవా నీవు చేసినదానికి

ప్రతిఫలమిచ్చును; ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా రెక్కలక్రింద సురక్షితముగా నుండునట్లు నీవు వచ్చితివి; ఆయన నీకు సంపూర్ణమైన బహుమాన మిచ్చునని ఆమెకుత్తర మిచ్చెను." బోయజు యొక్క ప్రార్ధనను దేవుడు విన్నాడు.

తుదకు రూతు ఎవరి పొలములో అయితే పని చేసినదో ఆ పొలము యొక్క యజమానియైన బోయజును వివాహము చేసుకుంది. రూతు ఒక అన్య కుటుంబ ము నుండి వచ్చిన స్త్రీ అయినప్పటికినీ, ఆమె నిరు పేదరాలైనప్పటికినీ బోయజు ఆమెను తన భార్యగా స్వీకరించి ఆమెను విమోచించాడు. ఇది మనకు తన విశ్వాసాన్ని క్రియల ద్వారా చూపిన రాహాబును గుర్తుచేస్తుంది. రాహాబు కూడా అన్యురాలైనప్పటికినీ వేగుల వారిని కాపాడి తన యొక్క విశ్వాసాన్ని చూపించినది ఆ విధముగా నిజ దేవుని తట్టు తన హృదయాన్ని త్రిప్పుకుంది. రూతునకు భర్త అయిన బోయజు రాహాబునకు పుట్టినవాడే. రూతు మరియు బోయజులకు పుట్టిన కుమారుడి పేరు ఓబేదు. నయోమి ఆ పుట్టిన బిడ్డను తీసికొని కౌగిట నుంచుకొని వానికి మంచి అమ్మమ్మ గాను మరియు దాదిగాను ఉండెను. ఆమె పొరుగు స్త్రీలు నయోమికొరకు కుమారుడు పుట్టెనని చెప్పి అతనికి ఓబేదను పేరు పెట్టారు. అతడు దావీదునకు తండ్రియైన యెష్షయి యొక్క తండ్రి. (రూతు 4:16,17) క్రీస్తు దావీదు కుమారుడిగా పిలువబడ్డాడు అని వ్రాయబడినది. కాబట్టి రూతు కూడా దావీదు వంశపు వారిలో యున్నది మరియు క్రీస్తు వంశావళి లో ఉన్నది. ప్రవచించినట్టుగానే బెత్లెహేములో రూతు పేరు గొప్పగా మారింది. ఎంత అద్భుతము మరియు ఆశ్చర్యము కదా! ఒక మోయాబు అన్యురాలైన స్త్రీ దేవునిని నమ్మికొని ఆశ్రయించుట ద్వారా (రూతు 1:16) ఆమె గొప్పదైన నాయనమ్మగా దావీదునకు మరియు ఈ లోకములోనికి మెస్సియాగా యేసు రావడానికి వాడుకునే వంశానికి చెందినదిగా ఉండుట ఎంతో ధన్యము. అన్య దేవతలను పూజించుకుంటూ బ్రతికిన ఒక మోయాబీయురాలు, నిజ దేవున్ని ఎరిగి ఆయనను స్వీకరించి ఆయనను ఆశ్రయించగా దేవుడు ఆమెను ఎంతో హెచ్చించాడు. యేసు లోకానికి వచ్చుటకు రూతు యుండిన వంశమునే ఎంచుకోవడము నిజముగా గొప్ప సంగతే. మరియొక సంగతి ఏమనగా ఆమె నయోమితో రావడానికి ఎన్నుకోవడము మరియు ఆమె జనమే రూతు జనముగా నయోమి దేవుడే రూతు యొక్క దేవునిగా చేసుకోవడము వలన రూతును దేవుడు ఎన్నుకొని ఆమెను గొప్ప మహారాజైన దావీదునకు నాయనమ్మ గా మరియు యేసుక్రీస్తు వంశావళి లో సభ్యురాలిగా ఉండుటకు దేవుడే అవకాశమును ధన్యత ను అనుగ్రహించాడు.

మనము కూడా పాపులమే, వెలివేయబడిన జీవితము మనది మరియు అనాధలముగా మనలను మనము కాపడుకొనే పరిస్థితులో లేని పరిస్థితులలో క్రీస్తు మనలను అంగీకరించాడు. ఎఫెసీ 2:11 లో చెప్పినట్టుగా "మునుపు శరీరవిషయములో అన్యజనులైయుండి, శరీరమందు చేతితో చేయబడిన సున్నతి గలవారు అనబడిన వారిచేత సున్నతిలేనివారనబడిన మనము ఇశ్రాయేలుతో సహపౌరులుకాక, పరదేశులును, వాగ్దాన నిబంధనలు లేని పరజనులును, నిరీక్షణలేనివారును, లోక మందు దేవుడు లేనివారునైయుండి, క్రీస్తుకు దూరస్థులమై యుంటిమి. అయినను మునుపు దూరస్థులమైన మనము ఇప్పుడు క్రీస్తుయేసునందు క్రీస్తు రక్తమువలన సమీపస్థులై యున్నాము". ఒకప్పుడు రూతు వలె మనము కూడ పరవాసులమై నిరీక్షణ లేని వారముగా యున్నాము. మనలను ప్రేమతో అంగీకరించి మన పాపముల యొక్క వెలను ఆయన క్రయధనముగా తన ప్రాణమును చెల్లించి, ఆయన సన్నిధిలో మనలను ఐక్యపరచిన దేవుడు స్తుతించబడును గాక!

దేవుని ప్రణాళికలకు మరియు మన ప్రణాళికలకు ఎంతో వ్యత్యాసమున్నది అయితే మనము దేనిని ఎన్నుకుంటాము అనేది మన మీదనే ఆధారపడి యున్నది, దేవుడు బలవంతముగా కాక ఎంపిక చేసుకొనే ప్రక్రియను

మానవునికే వదిలేసాడు. సత్యము కొరకు నిలువబడగలిగిన ఆశ మనకు వుంటే ఆయన చిత్తమునకు సమర్పించుకొనే వారముగాను, సమస్తమును విడచి ఆయనను మాత్రమే అనుసరించే వారముగాను మరియు ఆయనపై పూర్తిగా అధారపడే వారముగా యుండాలి. ఒకవేళ మనము ఆశీర్వదించబడాలి అంటే రూతు వలె మనము కూడ క్రీస్తును వెంబడించుట కొరకు దేనినైనా విడిచి పెట్టేవారముగా ఉండాలి. బోయజువంటి వ్యక్తి తనకు భర్తగా వుంటాడాని బహుషా రూతు ఊహించివుండకపోవచ్చు. కాని దేవుడు చేసి చూపించాడు. మన యొక్క పరిధులు కలిగిన ఆలోచనలు మరియు దృష్టి తో దేవుని యొక్క భవిషత్తు ప్రణాళికలను మనము చూడలేము కాని మనము దేవునిని నమ్మి, ఆయనను విధేయించి వెంబడించే వారిగా ఉండాలి. దేవుని యొక్క మహిమైశ్వర్యము మరియు ఆయన యొక్క ఆశీర్వాదములను పొందుకొనుటకు దేనినైనా విడిచిపెట్టుటకు సిద్ధముగా ఉండాలి. మన జీవితములో మనము ఊహించిన వాటి కంటెను తలంచుకొన్న దాని కంటెను, అత్యధికముగా చేయ సామర్ధ్యము గలవాడు మన దేవుడు. ఆయన మనకొరకై దాచియుంచిన వాటిని బహుషా ఇప్పుడు చూడలేకపోవచ్చు, కాని రూతు చేసినట్టుగా విశ్వాసముతో ఆయనను వెంబడించినప్పుడు ఆయన హృదయము సంతోషించుతుంది. అప్పుడు దేవుడు ఎల్లప్పుడు వున్నాడనియు, ఆయన నమ్మదగిన వాడనియు, ఆయనను వెతికే వారిని ఆయన విడచిపెట్టక ఆయనే వారికి బహుమానము దయచేయువాడని తనను తాను నిరూపించుకుంటాడు.  దేవుని కొరకు ఎదురు చూచే వారికి, ఆయన తన సమయములో, తన చిత్తములో  ఉత్తమమైన వాటిని అనుగ్రహించి హెచ్చించగల దేవుడు (1 పేతురు 5:6). మనము మన జీవితములో దేవుడు ఇచ్చే శ్రేష్టమైన దానిని పొందుకోకుండా ఏదో ఉన్న దానితోనే తృప్తి పొందేవారముగా ఉండకూడదు.

**మన జీవితములలో మనము తీసుకునే సరియైన నిర్ణయము (ఎంపిక) మనలను ఆశీర్వాదములోనికి నడిపించును మరియు యేసుక్రీస్తులవారికి గౌరవమును తీసుకువస్తుంది.**

# పరిశుద్ధ గ్రంథమునందలి మహిళలు

## తొమ్మిదవ  అధ్యాయము : ఎస్తేరు

**జీవిత సూత్రము:** మన విశ్వాసము యొక్క అడుగుల ద్వారా మనము పని చేయునప్పుడు, దేవుడు ఆనందపడుచున్నాడు.

**మొదటి రోజ**

**ఎస్తేరు గ్రంథము మొదటి అధ్యాయమును అధ్యయనము చేయగలరు.**

1. అహష్వేరోషు ఏ ప్రాంతములో తన పరిపాలన జరిగించుచుండెను?

2. రాజు చేయించిన విందును వివరించుము, అది ఎవరి కొరకు జరిగించెను?

3. రాణియైన వష్తికి మరియు రాజు కు మధ్యలో తలెత్తిన సమస్య ఏమిటి?

**రెండవ రోజ**

**ఎస్తేరు గ్రంథము రెండవ అధ్యాయమును అధ్యయనము చేయగలరు.**

1. 5 నుండి 7 వ వచనముల ప్రకారము మొర్దెకై మరియు ఎస్తేరు ఎవరు?

2. ఎస్తేరు యొక్క జాతిని వంశమును ప్రకటించకూడదని మొర్దెకై ఎందుకు చెప్పాడని నీవు అనుకొనుచున్నావు?

3. నీ యొక్క స్వజీవితములోకి చూచినప్పుడు, ఎటువంటి భయంకరమైన పరిస్థితులలో దేవుడు పనిజేసాడని నీవు చూసావు?

**మూడవ రోజ**

**ఎస్తేరు గ్రంథము మూడు మరియు నాలుగు అధ్యాయములను అధ్యయనము చేయగలరు.**

1. హామానుకు ఏ సందర్భము యూదా ప్రజల మీద ద్వేషమును కలిగించినది?

2. ఏ విధముగా యూదా ప్రజలను నాశనము చేయాలని హామాను పన్నాగము పన్నాడు?

3. 4:11 వాక్య భాగము ప్రకారము, ఎస్తేరుకు కలిగిన భయము ఏమిటి? 14 వ వచనము ప్రకారము,ఈ గ్రంథమునకు మూలమైన వాక్యమును మరియు అంగీకరించబడినది ఏమిటి?

4. ఎస్తేరును దేవుడు ఒక ప్రత్యేకమైన పని కొరకు సిద్దపరచుచున్నాడని నీవు చూడగలుగుచున్నావా?

5. ఎస్తేరు యొక్క గందరగోళ పరిస్టితిని వివరించుము. ఆమె ఏమి చేయకుండా ఉండియుంటే ఏమి జరిగియుండేది? మొర్దెకై చెప్పినది చేస్తే ఆమె ఏ చిక్కులలో పడియుండేది, అసలు ఏమి జరిగియుండేది?

6. "ఈ సమయములో" దేవుడు నిన్ను ఎక్కడ ఎందుకు పెట్టాడో నీవు చూడగలుగుచున్నావా?

**<u>నాలుగవ రోజు</u>**

**ఎస్తేరు గ్రంథము 4:15 నుండి 5 వ అధ్యాయము వరకు అధ్యయనము చేయగలరు.**

1. రాజు వద్దకు వెళ్లక ముందు ఎస్తేరు ఏ విధముగా సిద్దపడి యున్నదో వివరించుము?

2. ఎస్తేరు యొక్క ప్రణాళికను వర్ణించుము?

3. ఎస్తేరు, దేవుడు కలుగజేసుకొనే సమయము వరకు ఓపికతో ఎదురు చూచిన వచనము ఏ వచనములో యున్నది?

4. మొర్దెకై వలన భయంకరమైన ఒత్తిడిని ఎదుర్కొనుచున్న హామానుకు ఉపశమనము పొందుట కొరకు ఆయన భార్య ఏమని సలహా ఇచ్చియున్నది?

**<u>అయిదవ రోజు</u>**

**ఎస్తేరు గ్రంథము ఆరు నుండి పదవ అధ్యాయము వరకు అధ్యయనము చేయగలరు.**

1. విన్నపము చేయుటకు సమయమును రప్పించుట ద్వారా ఎస్తేరునకు దేవుడు ఏమి చూపించాలని అనుకొనుచున్నాడు?

2. ఎస్తేరు, తాను దేవుడిని నమ్ముచున్నాను అని ఎలా చూపించినది?

3. నీవు దేవుడిని నమ్ముచున్నాను అని ఈ వారములో ఎలా చూపించగలవు?

4. చివరిలో, మొర్దెకై కు ఎటువంటి ఘనమైన స్థితి వరించియున్నది?

5. ఎస్తేరు 9:22 మరియు 26 వచనముల నుండి, పూరీము పండుగ యొక్క జ్ఞాపకార్థము ఏమిటి?

**<u>ఆరవ రోజు</u>**

**తొమ్మిదవ అధ్యాయము : ఎస్తేరు - దేవుడు తన ప్రయోజనము కొరకు భద్రపరచును**

**మూల వాక్యము: ఎస్తేరు గ్రంథము**

**జీవిత సూత్రము:** మన విశ్వాసము యొక్క అడుగుల ద్వారా మనము పని చేయునప్పుడు, దేవుడు ఆనందపడుచున్నాడు.

**సారాంశము:** తాను ఏర్పరుచుకున్న తన వారిని బంధకాలలో నుండి విడిపించుటకు దేవునికున్న ఉన్నతమైన ప్రణాళికలను గూర్చి ఎస్తేరు యొక్క జీవితము తెలియపరచింది. దేవునిపై నమ్మకాన్ని విశ్వాసాన్ని కలిగిన ఎస్తేరును దేవుడు తన పని నిమిత్తము అనగా తన వారిని విడిపించుటకై వాడుకున్నాడు. మనకు ఎదురయ్యే వ్యతిరేకమైన పరిస్థితులు కూడా మన ఎదుగుదలకు, పరిపూర్ణతకు, మరియు దేవునితో సంబంధము పెంచుకొనుటకు సహాయపడుతాయని ఎస్తేరు జీవితము ద్వారా మనము తెలుసుకొనవచ్చును. ఎస్తేరు బెన్యామీను గోత్రానికి చెందిన యూదా వంశపు యవ్వనస్తురాలు. ఆమె ఎస్తేరు తలితండ్రులు లేనిదై యుండగా తనకు సమీప బంధువైన మొర్దెకై ఆమెను పెంచుకున్నాడు. ఆమె అందమైన రూపమును సుందర ముఖమునుగలదై యుండెను. ఆమె తలిదండ్రులు మరణము పొందిన తరువాత మొర్దెకై ఆమెను తన కుమార్తెగా స్వీకరించాడు.

ఎస్తేరు గ్రంధము యొక్క పరిచయము, హిందూదేశము మొదలుకొని కూషు దేశమువరకు నూట ఇరువది యేడు సంస్థానములను ఏలిన రాజైన అహష్వేరోషుతో ప్రారంభమైయ్యింది. ఆ కాలమందు రాజైన అహష్వేరోషు షూషను కోటలో నుండి రాజ్యపరిపాలన చేయుచుండగా తన యేలుబడి యందు మూడవ సంవత్సరమున తన అధిపతులకందరికిని సేవకులకును విందు చేయించాడు. రాజు యొక్క గర్వపు చర్యతో తన భార్య అయిన వష్తి రాణి స్థానాన్ని పోగొట్టుకున్నది. అటుతరువాత ఆ రాజ్యపు రాణిగా, రాజునకు భార్యగా ఎస్తేరు ఎన్నుకోబడింది. ఎస్తేరు తన చిన్న వయస్సులోనే తల్లితండ్రులను పోగొట్టుకుంది. ఇప్పుడు ఎస్తేరుకున్న భర్త నిత్యము ద్రాక్షారసమును అధికముగా సేవించేవాడుగాను, అన్య దేవతలను ఆరాధించేవాడిగాను యున్నాడు. తన భర్త యొక్క అలవాటులు పద్దతులన్నియు ఆమెపై ప్రభావము చూపవచ్చు, కాని ఎస్తేరు దేవుని పద్దతులకు తనను తాను అప్పచెప్పుకున్నది. ఈ లోక పద్దతులకంటె దేవుని పద్దతులకు అలవాటు పడింది. దేవుడు ఎంతో ప్రణాళికతో తనను రాణిగా నియమించాడని ఎస్తేరునకు తెలుసు. ప్రియ చదువరీ! ఇప్పుడు నీవున్న స్థాయి, నీకు కలిగిన స్థితి వెనక దేవునికున్న ప్రణాళిక ఏమిటో నీవు గ్రహించావా? దేవుడు నన్ను ఉపయోగించుకోవాలి అని ఆశపడే వారిని గూర్చి దేవుడు వెతుకుచున్నాడు. రాణిగా ఎస్తేరు నియమించబడిన నాలుగు సంవత్సరాల తరువాత తన జీవితము మరియు తన వారి జీవితము కష్టముగాను, ప్రమాదకరముగాను మారింది. రాజ్యపు పీఠాదిపతి అయిన హామాను యూదులనందరిని చంపుటకు ప్రణాళికను సిద్దపరచుచున్నాడు. యూదా జనాంగానికి శత్రువులైన అమాలేకీయుల తరానికి చెందిన ఈ హామాను, (ద్వితీ 25:17-19, 1 సమూయేలు 15) బహు చెడ్డవాడై యుండి దేవుని ప్రజలను పడగొట్టుటకే సాతానుచే వాడబడుచు యున్నాడు. నిజానికి దేవుని ప్రజలను పడగొట్టాలి అనే ప్రణాళిక సాతానుకు ఏదేను నుండే యున్నది. ఆదిలో ఫరో, తరువాత హేరోదు వంటి వాడిగా హమానును కూడ సాతానుడు తన ఆలోచనలను నెరవేర్చుకొనుటకు వాడుకుంటున్నాడు. యూదా వంశము నుండి లోక రక్షకుడు ఉదయిస్తాడు అనే దేవుని మాటను తప్పించుటకు సాతాను ఆది నుండి ప్రయత్నాలు చేస్తూనే యున్నాడు. కాని దేవుని మాట తప్పదు, ఆయన మాట నమ్మదగినది. ఆయన మాట ఇచ్చిన దాని ప్రకారము తన కార్యాలను నెరవేర్చే దేవుడాయన.

దేవుడు తనను రాణిగా నియమించడానికి ఆయనకున్న ఉద్దేశ్యము నెరవేరే సమయము రానే వచ్చింది. మొర్దెకై ఆజ్ఞ ప్రకారము ఎస్తేరు రాజు దయ పొందుటకు సాహహించింది. ఎస్తేరు ఉపవాసముండి మూడు దినములు అన్న పానములు చేయక ప్రభువు సన్నిధిలో గడిపింది. రాజు ఆహ్వానము లేకుండా రాజు సముఖములోనికి వెళ్లుటకు ఏ స్త్రీ సాహసించదు. అలాంటిది, ఎస్తేరు మాత్రము తన ప్రాణాన్ని సహితము లెక్క చేయక రాజు దయ పొందుటకు రాజు సముఖములోనికి వెళ్లింది. తనను తాను తగ్గించుకొని దేవునిపై మాత్రమే ఆధారపడే వారి ప్రార్ధనలను దేవుడు తప్పకుండా ఆలకిస్తాడు అనుటకు ఎస్తేరు జీవితము ఒక చక్కని ఉదాహరణగా ఉన్నది. శరీరము బలహీనమైన ఆత్మలో బలముగా

యున్నవారు నిత్యము జయిస్తారు. నేను చేయగలను, నాకు సాధ్యమే అనే బలమున్న సమయములో కంటే కూడా నేను ఏమి చేయలేను అనే బలహీనతలోనే దేవుడు అధికముగా చేయగలడు. (2 కొరింథీ 12:9).

యూదులందరిని చంపించుటకు హామాను ప్రణాళికలు సిద్దము చేయుచుండగా మొర్దెకై యూదులందరిని ఉపవాస ప్రార్ధన చేయాలని కోరాడు. ఎస్తేరు కూడ ఉపవాస ప్రార్ధనలో పాలు పొందుకుంది. ఆ రాత్రి రాజుకు నిద్రపట్టక పోయినందున రాజ్యపు సమాచార గ్రంథము తెమ్మని ఆయన ఆజ్ఞ ఇయ్యగా అది రాజు ఎదుట చదివి వినిపింపబడెను. మొర్దెకై రాజు యొక్క ప్రాణాన్ని రక్షించిన విషయము ఆ గ్రంధములో వ్రాయబడి యున్నది. రాజు ప్రాణాన్ని రక్షించిన మొర్దెకైకి బహుమతి యేదైనను ఘనత యేదైనను చేయబడెనా అని అడుగగా రాజు సేవకులు అతనికేమియు చేయబడలేదని ప్రత్యుత్తర మిచ్చారు. మొర్దెకైని రాజు ఘనపరచనపేక్షించి వానికి ఏమి చేయవలెనని రాజు హామానును అడిగాడు. చంపాలని బయలుదేరిన వాడితోనే మొర్దెకై ఘనపరచబడడము దేవుని గొప్ప కార్యము. దేవుని కార్యాలు ఘనమైనవని ఈ కార్యము ద్వారా గమనించిన ఎస్తేరు, ధైర్యము తెచ్చుకొని హామాను పన్నిన కుట్రలన్నిటిని రాజు సముఖములో బయలుపరచింది. కొన్ని సార్లు కొన్ని పనులు ఆలస్యము కావచ్చును, కాని నమ్మకముగా ముందడుగు వేసినప్పుడు గొప్ప విశ్వాసమును నేర్చుకోవచ్చును. దేవుని మాటలను చదువుతూ పరిశుద్ధాత్మకు మనలను మనమే అప్పగించుకొనినప్పుడు మంచి ఫలాన్ని పొందవచ్చును. మన జీవితములోని ప్రతి చిన్న విషయాలలో కూడ దేవుడు శ్రద్ధ తీసుకుంటాడని ఈ సందర్భము ద్వారా తెలుసుకోవచ్చును. యూదులకు శత్రువగు హమ్మెదాతా కుమారుడైన అగాగీయుడగు హామాను యూదులను సంహరింప దలచి వారిని నాశనపరచి నిర్మూలము చేయవలెనని, పూరు, అనగా చీటి వేయించియుండగా ఎస్తేరు, రాజు ఎదుటికి వచ్చిన తరువాత రాజు అతడు యూదులకు విరోధముగా తలపెట్టిన చెడు యోచన తన తలమీదికే వచ్చునట్లుగా చేసి, వాడును వాని కుమారులును ఉరికొయ్యమీద ఉరితీయ బడునట్లుగా ఆజ్ఞ వ్రాయించి ఇచ్చెను. కావున ఆ దినములు పూరు అను పేరును బట్టి పూరీము అనబడెను. ఈనాటికినీ యూదులు తమ సంవత్సరము యొక్క చివరి నెల 14 మరియు 15 న ఈ పూరీమును ఆచరించుచున్నారు.(ఎస్తేరు 9:26 – 31) దేవునికి కృతజ్ఞతలు చెల్లించేవారముగా మనము ఎల్లప్పుడూ యుండాలి.

తాను ఎదుర్కొనిన బాధ కాని, సమస్యలు కాని ఎస్తేరు యొక్క విశ్వాసాన్ని కదిలించలేదు. దేవునిపై తాను పెట్టుకున్న నమ్మకము, ఆమె చూపించిన విశ్వాసము, దేవిని చేతులలో వాడబడాలి అనే ఆశ ఆమెను దేవునికి దగ్గర చేసాయి.ఎస్తేరు దేవుడే నేడు మనకునూ దేవుడిగా యున్నాడు. సర్వశక్తిమంతుడు, మన జీవితములోని ప్రతీ చిన్న విషయాలలో కూడా శ్రద్ధ వహించేవాడు. జీవితములో ఏ ఆధారము లేని వేళలో కూడా ఆయన మార్గాన్ని చూపేవాడు. అర్హత లేని మనలను ఏర్పరచబడిన వంశముగాను, రాజులైన యాజక సమూహముగాను చేసిన (1 పేతురు 2:9) దేవునికి కృతజ్ఞతలు చెల్లించుము. నీవు కూడా ఒక గొప్ప రాజుకు కుమార్తెగా యున్నందుకు సంతోషించుము.

**దేవుని పేరు ఈ గ్రంథములో వ్రాయబడలేదు గాని ఆయన తన వారి పక్షమున తన కార్యములను జరిగించగలడని ఆ గ్రంధము ద్వారా మనము గమనించగలము.**

# పరిశుద్ధ గ్రంధమునందలి మహిళలు

## పదియవ  అధ్యాయము : మరియ

**జీవిత సూత్రము: దేవుడు సాధారణమైన ప్రజలను అసాధారణమైన కార్యముల కొరకు ఏర్పరచుకొనును.**

**మొదటి రోజు**

**మత్తయి ఒకటవ అధ్యాయము అధ్యయనము చేయగలరు.**

1. నీవు వంశావళిని గూర్చి చదివి వాటిలో నీకు తెలిసిన స్త్రీల పేర్లు పేర్లు వ్రాయుము?

2. మరియ యొక్క కుటుంబ నేపధ్యము లేదా వంశావళి ఏమిటి?

3. మరియకు యోసేపుతో ప్రధానము జరిగినది, కాని మరియ గర్భవతియై యుండుట వలన ఎటువంటి సమస్యలు ఎదురయ్యాయి?

4. యోసేపుకు మరియ మీద ఉన్న దురభిప్రాయమును మార్చి తిరిగి మరియను చేర్చుకొనునట్లు ఎవరు లేదా ఏమి ప్రభావితము చేసెను?

5. యోసేపు ఎటువంటి వాడు ?

6. యెషయ 7:14 లో ఉన్న ఏ ప్రవచనములు నేరవేరాయి?

**రెండవ రోజు**

**లూకా 1:26 నుండి 56 వ  వాక్య భాగమును అధ్యయనము చేయగలరు.**

1. యేసుక్రీస్తుకి తల్లిగా ఉండడానికి దేవుడు ఎటువంటి స్త్రీని ఎన్నుకునాడు?

2. గాబ్రియేలు దూత మరియకు చెప్పిన సందేశమును వివరించండి?

3. ఊహించని ఈ సందేశమును విన్నప్పుడు మరియ యొక్క స్పందన మరియు ప్రశ్నలు ఏమిటి?

4. తన సహోదరియైన ఎలీసబెతును మరియ కలవాలి అని ఎందుకు అనుకున్నది అని నీవు అనుకొనుచున్నావు?

5. మరియ పాడిన స్తుతి గీతము ద్వారా ప్రాముఖ్యముగా మరియ నీతో ఏమి మాట్లాడినది?

6. ఎలీసబెతుతో మరియ ఎంత కాలం ఉన్నది? తాను ఎలీసబెతుతో ఎక్కువ కాలం ఎందుకు ఉన్నది అని నీవు అనుకొనుచున్నావు?

**మూడవ రోజు**

**లూకా 2:1 నుండి 20 వ వాక్య భాగమును అధ్యయనము చేయగలరు.**

1. మరియ మరియు యోసేపు ఎందుకు బెత్లహేముకు వెళ్ళిరి?

2. యేసుక్రీస్తు జన్మించినప్పుడు మొదటిగా ఎవరికి తెలిసినది? వారికే మొదట ఎందుకు తెలిసినదని నీవు అనుకొనుచున్నావు?

3. ఆ సాయంకాలమున కొండ మీద ఉన్న గొర్రెలకాపరులకు ఏమి జరిగినది?

4. 17వ వచనములో, గొర్రెలకాపరులు యేసుక్రీస్తుని చూసిన తరువాత ఏమి చేసారు?

5. యేసుక్రీస్తు మెస్సీయా అను వార్తను ప్రకటించుట కొరకు నీవు ఏమి చేసావు?

6. 19వ వచనములో, మరియ తన హృదయములో భద్రము చేసికొనిన విషయములు ఏమై ఉండవచ్చునని నీవు అనుకొనుచున్నావు?

**నాలుగవ రోజు**

**లూకా 2:21 నుండి 51 వ వాక్య భాగమును అధ్యయనము చేయగలరు.**

1. ఆయనకు యేసుక్రీస్తు అని పేరు ఎవరు పెట్టారు?

2. మరియ మరియు యోసేపులు యేసుక్రీస్తును యెరూషలేములోని మందిరమునకు ఎందుకు తీసుకుని వెళ్ళారు?

3. యేసుక్రీస్తును చూచిన వెంటనే సంధించబడిన ఇద్దరు వ్యక్తులు ఎవరు?

4. పస్కా పండుగ అయిన తరువాత యెరుషలేములో ఏమి జరిగినది?

5. తాను ఏమై యున్నాడో యేసుక్రీస్తు మరియకు ఎలా వివరించి చెప్పాడు మరియు మరియ యొక్క స్పందన ఏమిటి?

**అయిదవ రోజు**

**యోహాను 2:1 నుండి 11 వ వాక్య భాగమును అధ్యయనము చేయగలరు.**

1. గలిలయలోని కానానులో యేసుక్రీస్తు చేసిన మొదటి అద్భుతములో ఆయనతో ఎవరు ఉన్నారు?

2. అక్కడ జరిగిన సన్నివేశము మరియు వారి స్పందనను తెలియజేయుము?

3. యోహాను 19:25 వ వచనములో సిలువ దగ్గర ఎవరు ఉన్నారు?

4. యేసుక్రీస్తు తన తల్లిని చూసుకోడానికి ఎవరిని ఎన్నుకొన్నారు? (యోహాను 19:26 - 27)

5. అపోస్తులల కార్యములు 1:12-14 వాక్య భాగములో, యేసుక్రీస్తు మరణము నుండి పునరుత్థానుడై లేచిన తరువాత మరియు తిరిగి పరలోకమునకు వెళ్ళు వరకు ఆయనతో ఉండియున్నశిష్యులు ఎవరు?

**ఆరవ రోజు**

**పదవ అధ్యాయము: మరియ - దేవుని చేత అత్యధికముగా దయ పొందినది.**

**మూల వాక్యము: మత్తయి 1,2; లూకా 2; యోహాను 19**

**జీవిత సూత్రము:** దేవుడు సాధారణమైన ప్రజలను అసాధారణమైన కార్యముల కొరకు ఏర్పరచుకొనును.

**సారాంశము:**

లేఖనములలో పర్కొన్న స్త్రీలందరిలో మరియది ఒక ప్రత్యేకమైన స్థానము. దేవుని దయ పొందుకున్న స్త్రీగా ఆమె వర్ణించబడినది. స్వయాన దేవ దేవున్ని తన గర్భములో మోయుటకు ఆమె దేవునిచే ఎన్నుకోబడింది. తన యొక్క ప్రేమను రుచి చూపుటకు, రక్షణను అందించుటకు, దేవున్ని గూర్చిన జ్ఞానాన్ని ప్రజలకు అందించుటకు, దేవ దేవుడు మానవ రూపము దాల్చాడు. మనము ఎంతో ధీనత్వము కలిగి యుండవచ్చును, జ్ఞానులమై యుండవచ్చును, సామాన్య వ్యక్తులముగా ఉండవచ్చును.. కాని దేవుడు మన సామర్ధ్యతను బట్టి కదిలేవాడు కాదని, మన హృదయాన్ని చూసేవాడని మరియ జీవితాన్ని బట్టి మనకు స్పష్టమౌతుంది. దేవుడు మరియ హృదయాన్ని చూసాడు. తన ప్రియ కుమారుడిని లోకానికి అందించుటకు, దేవుడు ఒక స్త్రీని ఎన్నుకోవడము ఎంత ఆశ్చర్యము! మరియ యవ్వనస్తురాలు, అనుభవము లేనిది, ప్రావీణ్యత లేనిది మరియు ఇంకను వివాహము చేయబడని స్త్రీ. ఈ స్త్రీ యూదా వంశానికి చెందినదై, దావీదు సంతతిలో నుండి వచ్చినది. (మత్తయి 1) మరియ యొక్క తల్లిదండ్రుల వివరాలు లేఖనాలలో తెలియపరచలేదు. మంచి ప్రవర్తన గాని, మంచి నడవడిక గాని లేని నజరేతు అను ఊరిలో మరియ పెరిగింది. "నజరేతు నుండి మంచిదేదైన వచ్చునా? అని నతానియేలు పలికిన మాటలు మనకు తెలిసినవే. ప్రత్యేకత ఏమియు లేని స్త్రీని దేవుడు ప్రత్యేకముగా యెంచి ప్రశస్తమైన దానిగా చేసాడు. దేవుడు ఈ స్త్రీలో ఆత్మతో సత్యముతో ఆరాధన చేసే గుణాన్ని చూసాడు. తన విశ్వాసాన్ని బట్టి ఆనందించాడు. అన్నిటికీ మించి, ఈ స్త్రీ దేవుని దయను పొందిన స్త్రీగా చేసాడు. దేవుడు తన పనికై ఈ స్త్రీని వాడుకొనుటకై ఆమెకు యున్న ఒకే ఒక్క అర్హత, ఆమె దేవుని పట్ల చూపిన ప్రేమయే. ఆయనకు విధేయిస్తూ, ఆయనను ప్రేమించే ప్రతీ ఒక్కరిని దేవుడు వాడుకొంటాడు. మన ఉద్దేశ్యాలను ప్రక్కన పెట్టి ఆయన ఆలోచనలకు ఆయన ఉద్దేశ్యాలకు ప్రాధాన్యతను కోరుకుందామా!

ఒక దినాన, మరియ యొక్క యవ్వన జీవితమంతయు శాశ్వతముగా మారిపోయింది. దీనిని గూర్చిన వివారాలు లూకా సువార్త మొదటి అధ్యాయములో కనబడుతాయి. గాబ్రియేలు అనే దూత, మరియకు ప్రత్యక్షమై గొప్ప శుభవార్తను ప్రకటించారు. దేవుని దయను పొందుకున్నావు అని తనకు గుర్తు చేసి, యేసునకు తల్లిగా యుండబోతున్నావు అని బయలు పరచారు. ఆమె ద్వారా ఈ లోకమునకు ఒక రక్షకుడు, రాజులకు రాజు, ప్రభువులకు ప్రభువు రాబోతున్నాడు. ప్రత్యేకమేదియూ లేని ఒక స్త్రీ ద్వారా ఇది ఎలాగు సాధ్యము? స్వయానా మరియకే ఇలాంటి ప్రశ్న కలిగింది. ఇంకను వివాహము కాని ఒక కన్య ద్వారా ఇది ఎలా సాధ్యమౌతుంది అని దూతను ప్రశ్నించినది. సాధారణమైన తన ప్రశ్నకు అసాధారణమైన జవాబు లభించినది."పరిశుద్ధాత్మ నీమీదికి వచ్చి ఆయన సర్వోన్నతమైన గొప్ప శక్తి నిన్ను ఆవరిస్తుంది గనుక పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును" అని ఆమెతో చెప్పెను.

మరియు దేవుడు అసాధ్యమైన కార్యములను చేయగలడని తెలియపరచుటకై ఒక సూచనగా, ఎలీసబెతును గూర్చి ఆమెకు తెలియపరచాడు. ఎలీసబెతు వృద్ధాప్యమందు ఒక కుమారుని గర్భమున ధరించి యున్నదని గుర్తు చేసాడు. దేవుని మాటలకు సంపూర్ణ విధేయిస్తూ ఆయన ఉద్దేశ్యాలను తన జీవితములో నెరవేరుటకు అంగీకరించింది మరియ. తాను తీసుకొనిన నిర్ణయముతో జరిగే పరిణామాలను లెక్కచేయక, ఒకవేళ రాళ్లతో కొట్టబడే పరిస్థితి రావచ్చును అనే విషయము తెలిసి కూడా, తన చిత్తాన్ని, తన ఇష్టమును వదిలి మరియ దేవుని చిత్తమునకు ఒప్పుకున్నది. దేవుని పనిలో తాను కూడా ఒక భాగము కావాలని కోరుకున్నది. తాను తన జీవితమును గూర్చి కనిన కలలన్నింటికంటె ఇది భిన్నముగా యుండవచ్చు, కాని మరియ, దేవుని చిత్తమును కౌగలించుకున్నది. ప్రియ చదువరీ! నీకు కలిగియున్న ఉద్దేశ్యాలు దేవునివా లేక నీ స్వంతానివా? ఆలోచించుము.

మరియ తన హృదయములో నుండి పాడిన పాటను లూకా 2:46-55 లో మనము చూడవచ్చును. చెప్ప సఖ్యము కాని తన సంతోషమును ఎలీసబేతుతో పంచుకున్నది. హృదయములో నాటబడిన దేవుని మాటను బట్టి ఆమె ఎంతో సంతృప్తిగా యున్నది. హన్నా చేసిన ప్రార్ధనను మాత్రమే గాక, కీర్తనలలో వ్రాయబడిన సంగతులను, ప్రవక్తలు బయలుపరచిన మాటలను (1సమూయేలు 1:11; 2:1-10) తాను పాటగా పాడి దేవున్ని మహిమపరచింది. తనను బట్టి తాను గొప్ప చేసుకోలేదు గాని, దేవుని లక్షణాన్ని బట్టి ఆయన శక్తిని, ఆయన కృపను, ఆయన పరిశుద్ధతను, ఆయన గొప్పతనాన్ని, ఆయన మహిమను, పేర్కొంటూ మరియ దేవుని నామాన్ని గొప్పచేసింది. దేవుడు తన జీవితములో గొప్పకార్యాలను చేసాడని గొప్పగా పలికింది. తాను నమ్మిన దేవుని గూర్చి మరియకు తెలిసిన విషయాలు చాలా గొప్పవి. నీవు నమ్మిన నీ దేవుని గూర్చి నీకు తెలుసా? మానవుని ఆలోచనలకు అందని ఒక గొప్ప అద్భుతమైన కార్యము జరగబోతున్నది. ఇలాంటి పరిస్థితిలో మరియ, ఎలీసబేతుతో తప్ప మరి ఎవరితోనూ తన హృదయాన్ని పంచుకోలేదు. వీరిద్దరూ, మానవాతీతముగా దేవునిచే ఆశీర్వదించబడి గర్భము దాల్చిన వారు. దేవుని మంచితనాన్ని గుర్తుచేసుకుంటూ జరగబోయే వాటిని బట్టి ఉత్సాహముతో ఆయనను స్తుతించుటకు వీరిద్దరికీ ఇది మంచి సమయము. ముందు రోజులలో ఎదుర్కొనబోయే విపత్కరమైన పరిస్థితులను గూర్చి చర్చించుకుంటూ, వీరు ఒక మూడు నెలలు కలిసి జీవించారు. వీరిపైన పుట్టుకొచ్చుచున్న పుకార్లను వీరు ఎలా ఎదుర్కొని ఉంటారు? అన్నిటికీ మించి, యోసేపు ఎలా ఆలోచన చేసి ఉంటాడు? తన నుండి వచ్చే ప్రతిస్పందన ఏమైయుండవచ్చు? ఇలాంటి ప్రశ్నలన్నిటిలో అసాధ్యాన్ని సాధ్యము చేసే దేవుడు వీరిని దర్శించి వీరి అక్కర తీర్చి, ఆదరించాడు. కనిపించని వాటిని సహితము దేవుని యొద్ద నుండి పొందుకున్నాను అనే మరియ, యెలీసబేతు వంటి వారి విశ్వాసము నీకు యున్నదా? మరియకు చెప్పిన మాటలను దేవుడు స్థిరపరచుచూ, యోసేపునకు కూడా తన వర్తమానాన్ని పంపించాడు. గబ్రియేలు అనే దూత, యోసేపును తన కలలో దర్శించి, మరియను తన భార్యగా స్వీకరించుటకు భయపడవద్దని సూచించించాడు. అటు తరువాత, ప్రజా సంఖ్య వ్రాయించుకొనుటకు, యోసేపునూ మరియు మరియయు తమ కుటుంబాన్ని, తమ స్నేహితులను విడచి బెత్లహేమునకు బయలుదేరారు. ఇమ్మానుయేలు దేవుడు బెత్లెహేములో జన్మిస్తాడని మీకా ప్రవక్త ద్వారా బయలుపరచబడిన ప్రవచనము (మీకా 5:2) నెరవేరింది. ఆ శుభరాత్రినందు దేవుడు

మరియతో యున్నాడు. నిజమునకు మరియ తన ఇంటి నుండి చాలా దూరముగా ఉన్నది, తన తల్లి, తన సహోదరులు, తన స్నేహితులు, ఎవరు తన యొద్ద లేరు. కేవలము సర్వశక్తుడైన దేవుడే అన్నియూ తానై మరియకు తోడుగా నిలిచాడు. శిశువు జన్మించిన తరువాత, కొందరు సందర్శకులను కూడ తన యొద్దకు నడిపించాడు. గొర్రెలను కాచుకునే వారిని, తూర్పు దేశము నుండి వచ్చిన జ్ఞానులను కూడ వీరిని దర్శించి కానుకలు అర్పించారు. అతి సామాన్య స్త్రీ అయిన తనపై దేవుడు చూపిన కృపను బట్టి మరియ హృదయము యెంతగానో సంతోషించియుండవచ్చు కదా! అయితే మరియ ఆ సంగతులన్నిటిని తన హృదయములో తలపోసికొనుచు భద్రము చేసికొనెనని లూకా 2:19 ద్వారా మనము తెలుసుకొనవచ్చును. దేవుని గూర్చి ఆమెకు తెలిసిన వాటిని, కన్నులార చూచిన వాటిని, వినిన వాటిని, మరియు యేసును గూర్చిన ప్రవచన వాక్యములన్నిటిని మరియ తన హృదయములో విశ్వాస రూపములో దాచుకుంది. యూదుల ధర్మశాస్త్రమును పాటించుటకై మరియ, యోసేపులు యేసును దేవాలయమునకు తోడుకొని వచ్చారు. రానున్న మెస్సీయాను గూర్చి ఎదురుచూస్తున్న సుమెయోనను ఒక మనుష్యుడు కూడ దేవాలయమునకు వచ్చాడు. లూకా 2:29 – 35 లో ఈ మనుష్యుడు దేవునిని స్తుతించి, యేసుని ఆశీర్వదించి మరియ యొద్దకు వచ్చి "మరియు నీ హృదయములోనికి ఒక ఖడ్గము దూసికొనిపోవును" అని ఒక ప్రవచనాన్ని పలికాడు.

రాజైన హేరోదు యూదుల రాజుగా పుట్టిన వాని యందు వ్యాకులపడి, అత్యాగ్రహముతో నిండినవాడై రెండు సవంత్సరాలు మరియు రెండు సవంత్సరాల లోపు వయస్సు వున్న మగ శిశువులనందరిని చంపించుటకై ఒక ఆజ్ఞను పంపించాడు. దేవుని దూత యోసేపునకు తన కలలో దర్శించి వేరొక మార్గములో వారిని ఐగుప్తునకు తరలించారు.(మత్తయి 2:13 – 15) అది సుమారు 10-15 రోజుల ప్రయాణము. ప్రవచనాలు చెప్పినట్టుగా పరిస్థితులన్నియు సురక్షితముగా మారినప్పుడు వారు మరలా నజరేతునకు తిరిగి తోడుకొని రాబడ్డారు. పన్నెండు సవంత్సరాలు గడిచాక యేసును మరియ యోసేపులు మరల దేవాలయమునకు పస్కా పండుగ ఆచరించుటకు తోడుకొని వచ్చారు. యూదుల పద్ధతి ప్రకారము పన్నెండు సవంత్సరాలు నిండుకున్న ప్రతీవాడు పస్కాను ఆచరించాలి. వారి తిరుగు ప్రయాణములో యేసు తప్పిపోయాడని గమనించిన యేసు తల్లిదండ్రులు, మూడు రోజులు తీవ్రముగా గాలించి చివరికి యేసును దేవాలయములో కనుగొన్నారు. వారు కనుగొనే సమయములో యేసు దేవాలయములోని బోధకులతో వాదించుచున్నాడు. మరియ యేసునొద్దకు వచ్చి "ఎందుకు ఇలా చేసావు" అని అడిగినప్పుడు యేసు ఇచ్చిన జవాబునకు వారు విస్మయమునొందారు. "నేను నా తండ్రి పనులమీద నుండవలెనని మీరెరుగరా" (లూకా 2:51) అని యేసు పలికాడు. మరియ జరిగిన వాటినన్నిటినీ తన హృదయములో దాచుకుంది.

యేసు యొక్క తల్లిగా మరియ పాత్ర చాలా గొప్పది. ఈ పాత్రలో మరియకు ఎన్నో ప్రశస్తమైన మరియు పరిశుద్ధమైన జ్ఞాపకాలు దాగియున్నాయి. వాటితో పాటుగా తాను నడిచిన ఈ దేవుని మార్గములో బాధలు, కష్టాలూ లేకపోలేదు. తన భర్త అయిన యోసేపు మరణించడముతో ఎంతగానో ప్రలాపించియుండవచ్చు. ఒక భర్త లేని స్త్రీగా ఒంటరితనాన్ని అనుభవించింది మరియ. యోహాను 7:5 లో చెప్పినట్టుగా యేసును తన సొంత సహోదరులే తృణీకరించిన వేళలో మరియ మనస్సు ఎంతో గాయపడియుండవచ్చును. తన సహోదరుడైన యాకోబు యెరూషలేము మందిరానికి నాయకుడవడము యేసు ఈ లోకాన్ని శరీరధారిగా విడచినప్పుడే కాని తాను ఇంకను ఈ భూమిపై యున్నప్పుడు మాత్రము కాదు. చివరిగా, యేసు సిలువలో వ్రేలాడదీయబడిన వేళలో మరియ యేసు పాదాల యొద్ద యుండి యేసు యొక్క త్యాగానికి ఆయన పడ్డ శ్రమలకు సాక్షిగా నిలచింది.(యోహాను 19:25). తల్లిదండ్రులెవరైనా ఎవరైన తమ సొంత కుమారుడు తమ కన్నుల యెదుట బహుగా హింసించబడి, నలుగగొట్టబడి, చేయని తప్పుకు నిందించబడి, సిలువలో

వ్రేలాడదీయబడుతుంటే ఎవరైన చూసి తట్టుకోగలరా?! మరియ తన వ్యక్తిగత ఆలోచనలకంటే దేవుని ఆలోచనలకు తనను తాను అప్పజెప్పుకున్నది కాబట్టే సిలువ యొద్ద చివరి వరకు నిలువబడగలిగింది.

యేసును విడచి అందరు పారిపోయినా కూడా తాను మాత్రము ఏ భయానికి లొంగిపోకుండా యేసు పాదాల యొద్దే నిలువబడింది. తన ప్రధమ కుమారుడు సిలువలో భరించుచున్న బాధను కన్నులారా చూచుచున్న వేళలో సిలువపై యున్న యేసు మాటలు తన చెవులకు స్పష్టముగా వినిపించాయి. యేసు తన శిష్యులలో ఒకడైన యోహానును చూచి యిదిగో నీ తల్లి అని మరియను .(యోహాను 19:25 - 27). గూర్చి సంభోదించాడు. యేసు యొక్క ప్రేమను మరియ కడవరకు పొందుకున్నది.(యోహాను 13:1).

అటుతరువాత మేడ గదిలో కూడుకున్న యేసు యొక్క నమ్మకమైన శిష్యుల మధ్య మరియను మనము చూడవచ్చు (అ.పా 1:14). యేసు తాను శరీరధారిగా ఉన్నప్పుడు చివరిసారిగా రొట్టెను విరిచినది ఇదే మేడ గదిలో. మరియ యేసు శిష్యులలో ఒకరిగా పరిగణించబడి వారితో పాటు ప్రార్ధనలో పాలుపొందుకుంది. మరియ జీవితము మరియు ఆమె యొక్క సాక్ష్యము యేసు వైపుకు మన కన్నులను త్రిప్పే విధముగా యున్నది. ఆమె యేసును ప్రేమించింది, మరియు దేవుని చిత్తమునకు ఒప్పుకుంది. అందుకే 2వ కొరింధీ 12:9 లో చెప్పినట్టుగా తన బలహీనతయందు దేవుని కృపను బహుగా పొందుకున్నది. మరియ దేవునిని నిజముగా నమ్మి ఆయన తలంచిన మానవ దృష్టికి ఊహించని జీవ మార్గములో నడిచింది. ఆమె నడచిన ఈ జీవ మార్గము ఆమెను యేసుని రూపములోనికి మార్చింది. వాక్యపు వెలుగులో మరియ జీవితము ఒక మాదిరిగా కనబడుతూ మనలను కూడా అదే మార్గములో నడవవలసిందిగా సూచిస్తుంది.

**మరియ పొందుకున్నట్టుగా దేవుని ఉన్నతమైన కృపను నీవు కూడా పొందవచ్చు.**

# పరిశుద్ధ గ్రంథమునందలి మహిళలు

## పదకొండవ అధ్యాయము : సమరయ స్త్రీ

**జీవిత సూత్రము: యేసుక్రీస్తుల వారి యొక్క సత్యమైన ఆరాధికులు మాత్రమే, నిజమయిన తృప్తికి ఆధారము యేసుక్రీస్తులవారు అని తెలుసుకుంటారు మరియు ఇతరులకు సువార్తను ప్రకటించుట ద్వారా తమలోని ఆశను తీర్చుకుంటారు.**

**మొదటి రోజు**

**యోహాను 4:1- 42 అధ్యయనము చేయగలరు.**

1. యేసుక్రీస్తు ఎక్కడికి వెళ్ళుచుండెను?

2. యేసు వెళ్ళుచున్నప్పుడు సమయము ఏమిటి మరియు ఆయన ఎలా అనుభూతి చెందెను?

**రెండవ రోజు**

**యోహాను 4:3-14 అధ్యయనము చేయగలరు.**

1. యేసుక్రీస్తు సమరయ స్త్రీని ఏమి అడిగియున్నాడు మరియు ఆమె జవాబు ఏమిటి?

2. 10వ వచనములో, యేసుక్రీస్తు సమరయ స్త్రీకి ఇచ్చిన స్పందనను వ్రాయుము?

3. 13 మరియు 14వ వచనములలో గొప్ప వాగ్దానం ఏమిటి? మరియు దాని అర్ధము ఏమిటి?

4. అదే విధముగా యోహాను 7:37-39 మరియు ప్రకటన 22:16-17 చదివి, నీవు ఆ వాగ్దానముల యెడల ఎటువంటి అనుభవము కలిగియున్నావు?

**మూడవ రోజు**

**యోహాను 4:15:19 అధ్యయనము చేయగలరు.**

1. 16-18 వచనములలో దేవుడు ఆమె యొక్క వ్యక్తిగత జీవితమును గురించి ఎందుకు మాట్లాడాడు అని నీవు అనుకున్నావు?

2. ఆమెలో ఆమెను గురించి ఏమి తెలియజేయాలని యేసు ప్రయత్నించాడు?

3. ఆయన ఆమె గతమును గురించి మాట్లాడినప్పుడు, ఆయన జ్ఞానమును చూచి ఆమె ఏమి అన్నది?

4. 139 కీర్తనలో, ఆమె గురించి మరియు ఈ రోజు నీ గురించి యేసుక్రీస్తుకు తెలిసి యున్న విషయముల జాబితాను వ్రాయుము?

5. ఆ దినము నిజముగా దప్పికగొనియున్నవారు ఎవరు? యేసుకు ఆ విషయము ఎలా తెలియును? ఆయన ఎందుకు శ్రద్ధ వహించియున్నాడు?

6. ప్రజలు తృప్తి పొందుట కొరకు ఏయే విషయములలో దప్పిక గలిగి యుందురు?

7. 13 వ వచనములో యేసు ఎటువంటి జీవజలమును గురించి మాట్లాడియున్నారు? (యోహాను 6:3,63;7:37-39 వాక్య భాగములను చూడుడి)

8. నీ జీవితములో నీవు ఎప్పుడయినా దప్పికగొనియున్నావా? నిన్ను బలహీనపరిచే సంబంధములు నీవు ఏమైనా కలిగియున్నావా? ఈ సమరయ స్త్రీ గురించి నీవు చదివిన తరువాత నీకు కలిగియున్న నిరీక్షణ ఏమిటి?

**నాలుగవ రోజు**

**యోహాను 4:20-26 అధ్యయనము చేయగలరు**

1. మీరు మీకు తెలియని దానిని ఆరాధించువారు అను సామెత ఈ దినములలో ఎలా అన్వయించ వచ్చును?

2. యేసుక్రీస్తు సత్యమైన ఆరాధన మరియు ఆరాధనకు అవసరమైన దానిని గురించి ఏమని వివరించారు?

3. తండ్రి మన నుండి ఏమి కోరుచున్నాడు? ఈ సత్యమును గూర్చి నీ అనుభవము ఏమిటి?

4. మెస్సీయ ను గురించి సమరయ స్త్రీకి ఏమి తెలియును?

5. 25-26 వచనములలో యేసు తాను ఎవరని ఆమెకు చెప్పాడు?

**అయిదవ రోజు**

**యోహాను 4:27-42 వరకు అధ్యయనము చేయగలరు.**

1. 27వ వచనములో నుండి శిష్యులు ఆ దృశ్యమును చూచినప్పుడు వారి స్పందనను వివరించుడి?

2. ఆ స్త్రీ నీటి కుండను విడిచిపెట్టుట అను దానినుండి మనము ఏ పాఠమును నేర్చుకొనవచ్చును? ఆ స్త్రీ ఎక్కడికి వెళ్ళింది?

3. ఆమె సాక్ష్యము యొక్క ప్రతిఫలం ఏమిటి? ఒక తృణీకరించబడిన లేదా అంటరాని స్త్రీ పరలోక పంట కోయుట నీకు ఆశ్చర్యమును కలిగించినదా?

4. యేసుక్రీస్తు ఆ పంటకోయుటను గురించి వివరించుచున్నప్పుడు దానిని గురించి నీవు ఏమి అనుకొనియున్నావు?

5. ఈ తృణీకరించబడిన స్త్రీ కొరకు యేసు యొక్క హృదయము ఎలాగున్నదని చరిత్ర చెప్పుచున్నది మరియు ఈ దినములలో నశియించి పోవుచున్న వారి యెడల మరియు తృణీకరించబడిన లేదా అంటరాని వారి యెడల యేసు హృదయము ఎలాగున్నదని మీరు అనుకోనుచున్నారు?

6. మనము యేసు లాగా ఉండాలని అనుకుంటే, మనము  ఎదుటి వారి పట్ల ఎలా స్పందించాలి?

**ఆరవ రోజు**

**పదకొండవ అధ్యాయము: సమరయ స్త్రీ – "యేసు తృణీకరించబడిన వారిని సహితము హత్తుకొనును"**

**మూల వాక్యము: యోహాను 4: 3 – 42**

**జీవిత సూత్రము: యేసుక్రీస్తుల వారి యొక్క సత్యమైన ఆరాధికులు మాత్రమే, నిజమయిన తృప్తికి ఆధారము యేసుక్రీస్తులవారు అని తెలుసుకుంటారు మరియు ఇతరులకు సువార్తను ప్రకటించుట ద్వారా తమలోని ఆశను తీర్చుకుంటారు.**

**సారాంశము:**

యోహాను సువార్త 4వ  అధ్యాయములో ఒక సమరయ స్త్రీని గూర్చియు మరియు యేసుతో తన పరిచయాన్ని గూర్చియు మనము చూడగలము.  యేసు యొక్క మాటల ద్వారా ఆ సమరయ స్త్రీ జీవితము ఏలాగు మార్పు చెందిందో ఈ అధ్యాయములో మనము చూడగలము. యేసు సమరయ ప్రాంతమునకు వెళ్లాడు. సాదారణంగా  యెరుషలేము నుండి గలలియ ప్రాంతానికి  వెళ్లుటకు సమరయ అనువైనది. కాని యూదుడు అని పిలువబడే ఏ ఒక్కరు, సమరయ ప్రాంతములో నుండి వెళ్లుటకు ఒప్పుకోరు. దీనికి కారణము, వారు సమరయ ప్రాంతాన్ని, అందులో నివసించుచున్న ప్రజలను ఒక అంటరాని వారిగా చూసే వారు. 2 రాజులు 17:24-34 నందు సమరయ ప్రాంతమును గూర్చిన విశ్లేషణను మనము చూడగలము. విగ్రహారాధనకు ఈ ప్రాంతములో పెద్ద స్థానమే యున్నది.  అష్షూరురాజ ఉత్తర రాజ్యాలను స్వాధీనము

చేసుకొన్న కాలములో కొందరు విగ్రహారాధికులు కొంతమంది ఇశ్రాయేలు వారిని వివాహము చేసుకొన్నారు. వారి నుండి కలిగిన ప్రజలు యిప్పుడు ఆ ప్రాంతములో నివసించుచున్నారు. వీరు యూదులు మరియు విగ్రహారాధికుల కలిసి నివసించుచున్నారు. ఈ ప్రాంతములోని కొందరు జనులు తమ సొంత దేవతలను పెట్టుకొని షోమ్రోనీయులు కట్టుకొనిన ఉన్నతస్థలముల మందిరములలో వాటిని ఉంచుచువచ్చారు. సుక్కోత్బెనోతు దేవతను, కూతావారునెర్గలు దేవతను, హమాతువారు అషీమా దేవతను, ఆవీయులు నిబ్హజు దేవతను తర్తాకు దేవతను ఇలా ఎవరికి వారు తమ స్వంత దేవతలను పెట్టుకొని నిజమైన దేవుని యందు ఉండవలసిన భయభక్తులను మరచి పోయారు. విగ్రహారాధనలు, అపవిత్రమైన కార్యాలు బహుగా జరిగినప్పటికిని, ఈ సమరయ ప్రాంతము దేవుని విశ్వాస కార్యములతో తనను తాను అలంకరించుకున్నది (అపొ. కా. 7:16,17). దేవుడు అబ్రాహామునకు అనుగ్రహించిన వాగ్దాన కాలము సమీపించిన కొలది ప్రజలు ఈ ప్రాంతములోనే విస్తారముగా వృద్ధి పొందారు. యోసేపు ఎముకలకు ఈ ప్రాంతము విశ్రాంతినిచ్చింది. ఈ ప్రాంతములోనే యాకోబు త్రవ్విన బావి యున్నది (యెహోషువా 24:32). సరిగా యాకోబు త్రవ్వించిన ఇదే చోట మన కథ ప్రారంభమవుతుంది."యేసు సమరయ స్త్రీతో మాట్లాడుట"

సాధారణముగా యూదులు ఈ ప్రాంతములో సంచరించుటకు గాని, అక్కడి ప్రాంత ప్రజలతో మాట్లాడుటకు గాని ఇష్టపడరు. కాని యేసు సమరయ స్త్రీని కలుసుకొనుటకు తనతో మాట్లాడుటకు సమరయకు చేరుకున్నాడు. అది చాలా ఎండగా యుండే మధ్యాహ్నపు వేళ. యేసు తనకు దాహమునకు నీళ్ళు ఇమ్మని ఆమెను అడిగాడు.(యోహాను 4:7) నిజానికి అలా అడుగుటకు ఒక ముఖ్య ఉద్దేశ్యము ముందుగానే నిర్ణయించబడింది. సమరయ స్త్రీ యొక్క ఆత్మీయ దాహమును తీర్చుటకు ఆయన దాహమును అడిగాడు.

స్త్రీలు సాధారణముగ మద్యాహ్నపు వేళలో నీళ్లు చేదుకొనుటకు బయటకురారు. కాని ఈ సమరయ స్త్రీ నిందలను తప్పించుకొనుటకు మరియు ఆయా ప్రజలు చేసే హేళనను తప్పించుకొనుటకై, ఎండను సహితము లెక్కచేయక మద్యహ్నము వేళ నీటి కొరకై బయలుదేరింది. తనను రక్షించాలని తలంచిన యేసు, సరిగ్గా ఆ స్త్రీ వచ్చే సమయాన బావియొద్దకు చేరుకొన్నాడు. సమరయ స్త్రీది వెలివేయబడిన జీవితము మరియు ఖండించుటకు తగిన జీవితమైనప్పటికిని యేసు తనకు తీర్పు తీర్చలేదు. దాహమునకిమ్మని ఆమెను అడిగాడు. మత ఆచారాలు, కులాన్ని గూర్చిన అడ్డుగోడలు, ఆ బావిలోని నీటిని త్రాగుటకు ఒప్పుకోవు. కాని యేసు ఆ స్త్రీ యొక్క హృదయాన్ని చూస్తున్నాడు. ఆమెకు జీవ జలాన్ని ఇచ్చాడు. ఆ జలము ఎన్నటికిని తరగనిది, హృదయ అంతరంగమునుండి ఉప్పొంగేది. లేఖనాలు ఈ జలాన్ని పరిశుద్ధాత్మగా వర్ణించాయి (యోహాను 7:38,39). ఆ స్త్రీ యొక్క దప్పికను ఒక నిజమైన ఆత్మీయ దప్పికగా మారుస్తూ యేసు "నీవు వెళ్లి నీ పెనిమిటిని పిలుచుకొని యిక్కడికి రమ్ము " అని ఆమెతో చెప్పాడు. ఆ స్త్రీ నాకు పెనిమిటి లేడనగా, యేసు ఆమెతో నాకు పెనిమిటి లేడని నీవు చెప్పిన మాటసరియే అని పలికి ఆమెకు సత్యమును బయలుపరిచాడు (యోహాను 4:16,17). దేవున్ని ఆరాధన చేసే విధానాన్ని గూర్చి ఆమె యేసుతో కాస్త వాదన చేసినప్పటికినీ, ఆ స్త్రీ ఘోర పాపి అయినప్పటికినీ ఆమెకు సత్యమును బయలుపరచాడు. పరలోకపు తండ్రి ఆత్మతోను సత్యముతోను చేసే ఆరాధనను కోరుకుంటున్నాడని తనకు బోధించాడు. మరియు రాబోయే మెస్సీయాను గూర్చి తాను అడిగినప్పుడు యేసు తన యేసు ఆ స్త్రీ కనులను తెరచి తనను తాను ప్రత్యక్ష పరచుకున్నాడు (యోహాను 4:25). నీతో మాటలాడుచున్న నేనే మెస్సీయనని ఆయన పలికినట్టుగా వాక్య భాగములలో మనము చూడగలము. ఒక వ్యక్తితో తనను తాను నేరుగా నేనే మెస్సీయానని చెప్పడము ఇది మొదటిసారి

మరియు చివరిది కూడా. ఆచార సంబంధమైన మరియు మతసంబంధమైన అడ్డుగోడలను ఆయన కూల్చివేసి తనను తాను ఆ స్త్రీకి ప్రత్యక్ష పరచుకొన్నాడు.

కొంతసేపటికి ఆయన శిష్యులు ఆయన యొద్దకు వచ్చి జరుగుతున్న సంగతులను గూర్చి వారు ఆశ్చర్య పడినప్పటికినీ ఆయనను ఒక్క మాట కూడా ప్రశ్నించలేదు. మన కార్యాలు ఆయన కార్యాల వంటివి కాదు గదా! ఆ స్త్రీ తన కుండను విడచిపెట్టి ఆ ఊరిలోనికి వెళ్లి, సువార్తను అందరికినీ ప్రకటించింది. దేవుని పరిచర్యను మొదలుపెట్టింది. ఆమె చేసినవన్నియు ఆమెతో చెప్పెనని అక్కడి ప్రాంతమువారికి సాక్ష్యమిచ్చిన ఆ స్త్రీయొక్క మాటనుబట్టి అక్కడి వారనేకులు ఆయనయందు విశ్వాసముంచారు. ఆమె తన పాపమును దాచిపెట్టలేదు గాని క్రీస్తులోని క్షమాపణను స్వీకరించినది. ఆయన యొద్ద క్షమాపణ దొరకునని ఆ స్త్రీ తెలుసుకుంది. క్షమాపణను స్వీకరించుట ద్వారా తన విశ్వాసమును కనపరచింది. ఈ దినమున మన విశ్వాసము కేవలము మాటలకే పరిమితమా లేక ఆచరణలలో కనపరచుచున్నామా?

యేసు మరియు ఆయన శిష్యులు కలిసి రెండు రోజులు ఆ ఊరిలోనే గడిపారు. యేసు యొక్క మాటలు అక్కడి సమరయలులోని మరికొంత మందిని రక్షించాయి. సమరయులులతో కలసి యుండుటకు యూదులైన తన శిష్యులు చింతించారు. వారి ఆలోచనలను సరిచేయుటకు యేసు వారికి చాల సంగతులను నేర్పుతూ వచ్చాడు. యేసు యొక్క కార్యాలను మన జీవితములలో కనపరుచటకు మనలోని మన కోరికలు, మన ఆలోచనలు ఆయనే మార్చివేయడము ఎంత భాగ్యము కదూ!

**యేసు నిన్ను సృష్టించాడు మరియు ఆయనకు నీ గురించి పూర్తిగా తెలియును. ఎందుకనగా ఆయన అన్నింటిలో మహా శక్తిగల దేవుడు. ఆయన మాత్రమే నీయొక్క ప్రతి అవసరతలను తీర్చి నిన్ను తృప్తి పరచగల దేవుడు!**